PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 17 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### రూ.76,248 కోట్లకు టీఎమ్‌పీవీఎల్ లాభం

టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఏకీకృత ఖాతాల ప్రకారం సెప్టెంబరు త్రైమాసికంలో రూ.76,248 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. బ్రిటిష్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై సైబర్ దాడి కారణంగా కార్యకలాపాలు ఆగడం ప్రధాన కారణం. 2024–25 ఇదే మూడు నెలల్లో లాభం రూ.3,521 కోట్లుగా ఉంది. ఈసారి జేఎల్‌ఆర్ కార్యకలాపాల నిలిపివేత వల్ల రూ.82,600 కోట్ల లాభం వచ్చిందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో కంపెనీ తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపార విభజన, బదిలీ వల్ల వచ్చిన లాభం కూడా ఇందులో ఉంది. కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.83,656 కోట్ల నుంచి రూ.72,349 కోట్లకు తగ్గింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# స్థానిక ఎన్నికలపై ఫోకస్?!

## నేడు కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం

డిసెంబర్ చివరిలోపు ఎన్నికలు


- స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న ప్రభుత్వం
- 2024 జులై నాటికే ముగిసిన సర్పంచ్‌లు, ఎంపీటీసీల పదవీకాలం
- ప్రత్యేకాధికారులతో సాగుతున్న పాలన
- నేడు జరిగే కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం
- కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం




హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలుపొందిన ఉత్సాహంతో వచ్చే నెల చివరి లోపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని యోచిస్తోంది. ఇందువల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు యథావిధిగా వస్తే గ్రామీణ పాలనా వ్యవస్థ చక్కబడుతుందని, పదవులు పరంగా కూడా భారీగా రాజకీయ ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తోంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. గ్రామీణ పాలన అస్తవ్యస్తంగా మారుతోంది. 2024 జులై నాటికి స్థానిక సంస్థల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక - మిగతా2లో

## 2028లో చంద్రయాన్-4 మిషన్



- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏడు కీలక ప్రయోగాలు
- 2035 నాటికి 'ఇండియన్ స్పేస్ స్టేషన్' సిద్ధం
- 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగాములు
- ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

3

## బెంగాల్ రాజ్‌భవన్‌లో ఆయుధాలు



- న్యాయపరంగా ముందుకెళ్తా: గవర్నర్ ఆనంద బోస్
- ఎన్నికల ప్రక్రియను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఎస్ఐఆర్ చేపట్టడం ఎంతో అవసరం
- బీజేపీ నేరగాళ్లకు రాజ్‌భవన్‌లో ఆశ్రయం కల్పిస్తున్న గవర్నర్, వారికి బాంబులు, తుపాకులు సమకూర్చుతున్నారని ఆరోపణలు
- టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సంచలన ఆరోపణ

# ఫ్యూచర్ సిటీలో ఫిల్మ్ స్టూడియోలు

- ముందుకొచ్చిన సల్మాన్‌ఖాన్, అజయ్‌దేవగన్
- ఒక్కో స్టూడియోకు 50-60 ఎకరాల కేటాయింపు
- త్వరలో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందాలు

హైదరాబాద్

భారత్ ఫ్యూచర్ సిటీని రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో నిర్మించనుంది. ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలతో పాటు విద్య, వైద్యం, వినోదం, పర్యాటక కేంద్రాలను కూడా ఫోర్త్ సిటీలో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో భారత్ ఫ్యూచర్ సిటీలో బాలీవుడ్ స్టార్లు సల్మాన్‌కు చెందిన సల్మాన్‌ఖాన్ ఫిల్మ్స్ (ఎస్‌కేఎఫ్), అజయ్ దేవగన్‌కు చెందిన విజువల్ ఎఫెక్ట్స్ కంపెనీ 'ఎన్‌వై వీఎఫ్‌ఎక్స్ వాలా' ఫిల్మ్ స్టూడియోలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ఒక్కో స్టూడియో ఏర్పాటుకు 50–60 ఎకరాల స్థలం అవసరమని ఆయా సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపారు. దీంతో స్థల కేటాయింపులతోపాటు ఇతరత్రా రాయితీలను సైతం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం - మిగతా2లో





# మంత్రి పదవులకు 'ఫార్ములా'

- ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలకు చొప్పున ఒక మంత్రి పదవి
- బిహార్‌లో ఎన్డీయే పక్షాల మధ్య అంగీకారం
- బీజేపీకి 14 మంత్రి పదవులు దక్కే అవకాశం
- ఈ నెల 19 లేదా 20న నూతన సీఎం ప్రమాణ స్వీకారం

వివరాలు 3లో..

# విద్యా వ్యవస్థను పట్టించుకోని కాంగ్రెస్

- అసలు విద్యా కమిషన్ ఏం చేస్తోంది?
- ఆడ పిల్లలకు చదువులు దూరం..!
- ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలి..
- ఏం మాట్లాడినా.. రాజకీయమే అవుతుంది..
- విద్యా వ్యవస్థలో సమూల మార్పు రావాలి..
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్

అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను కనీసం పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆదివారం తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం విద్యా వ్యవస్థ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన సమయంలో విద్యా వ్యవస్థ గురించి మనం చాలా బాధపడ్డామని గుర్తు చేశారు. పీజీ చేసిన వాళ్లు కూడా ఉద్యోగాలు పొందలేక పోతున్నారని మదనపడ్డామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మనకు ప్రభుత్వ - మిగతా2లో



# బుల్లెట్ రైలు ప్రాజెక్టు అనుభవాలతో 'బ్లూ బుక్'

- భవిష్యత్తులో పెద్దఎత్తున ఈ తరహా ప్రాజెక్టులను తీసుకొచ్చే విషయంలో దేశం నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్లగలదు
- గత సమానాల నుంచి నేర్చుకున్న విషయాలను ప్రతిబింబించాలి
- ఈ ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముందుకు సాగుతోంది
- సూరత్‌లో నిర్మిస్తున్న స్టేషన్‌లో ఇంజినీర్లు, ఇతర సిబ్బందితో ప్రధాని మోదీ భేటీ

3

## తెలంగాణ విజన్‌ను ప్రపంచానికి చూపించబోతున్నాం

- గ్లోబల్ సమిట్-2025 ఏర్పాట్లు పరిశీలించిన భట్టి విక్రమార్క
- హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం
- అద్భుతమైన వాతావరణంతో పాటు తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉంటాయి



# మురికి కాలువల నిర్మాణం, నిర్వహణ లేక సరిగా లేక దోమల బెడదతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

కొండమడుగు నర్సింహా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



**భువనగిరి, నవంబర్ 16( ప్రభాత సూర్య):** అనాజిపురం గ్రామంలో అన్ని వార్డులలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడం, నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో చెత్తాచెదారం పెరుకపోయి దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు. ఆదివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డులలో ఉన్న ప్రజలను కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ వార్డులో మురికి కాలువ ఉన్న దానిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం గడ్డిని తీసేయకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు పెద్ద ఎత్తున రోగాల బారిన బడి డెంగ్యూ లాంటి జ్వరాలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో మురికి కాలువలు, సిసి రోడ్లు, వీధిలైట్లు, ప్రజల తక్షణ మౌలిక సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించాలని, ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా గ్రామంలో ఎక్కడికక్కడ పేరుకపోయినా చెత్తను, గడ్డిని తొలగించాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి జనగామ ఏదునూరి వెంకటేష్ , నాయకులు బొల్లెపల్లి స్వామి, గంగాదరి బాన్ ప్రకాష్ , ప్రజలు పిట్టల ప్రమీల, పిట్టల కమలమ్మ, పిట్టల భాగ్యమ్మ, భోగ భావాన్ని , ఏదునూరి వసంత, భోగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాయ సాధన దీక్ష

జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీనారాయణ



**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కృష్ణన్న పిలుపుమేరకు, నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఎన్జీ కాలేజీ ఆవరణంలో న్యాయ సాధన దీక్ష ప్రారంభించా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, దీక్షలో పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పూర్తి అధికారం ఇవ్వడం జరిగింది. 2436 ఆర్టికల్ ప్రకారం ఇవ్వడానికి స్వయం ప్రతిపత్తి కల్పించింది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఇప్పటికైనా 42 రిజర్వేషన్ను చట్టం చేస్తూ ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు . విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్లో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి నట్లయితే చట్టబద్రత ఉంటుంది. దాని బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే 42 చట్టబద్ధత కల్పించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు కోరారు. బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ విజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, అఖిలభారత యాదవ సంఘం జిల్లా కార్యదర్శి సుంకరబోయిన శివకుమార్ యాదవ్, విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, కుకుడాల ఏడుకొండలు, సట్టు యాదగిరి, వీరమల్లు నాగరాజు గౌడ్, డబ్బికారు రాజు, చల్లుకా చారి, రజక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం శంకరయ్య, పగిళ్ల సైదులు, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు కర్నాటి ధనుంజయ, మేడబోయిన సాయి, వినోద్, మచ్చ నాగరాజు యాదవ్,కొగ్గరి శ్రీనివాస్, కర్నాటి మచ్చ గిరి, బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలో ఉన్నంత కాలం విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో రజకులకు అన్యాయమే మిన్నలాపురం జలంధర్

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
ఎస్సీలో చేర్చాలన్న ఏదునూరి వీరన్న
బీహార్ లో ఎస్సీలుగా ఉన్న
రజకులు ముగ్గురు ఎమ్మెల్యేలుగా గెలుపు
జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పెనిమిల్లి వెంకటేష్




**జనగామ, నవంబర్ 16( ప్రభాత సూర్య):** 78 సం.ల స్వతంత్ర భారత దేశంలో రజకుల బతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా విద్యా రంగంలో ఉద్యోగ , ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో వెనుకబడే ఉండటం చాలా బాధాకరమని మిన్నలాపురం జలంధర్ ఆవేదనను వ్యక్తం చేశారు. జనగామ జిల్లా బచ్చన్నపేట్ మండలం రజక భవనంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ , బచ్చన్నపేట్ రజక సంఘం కులం పెద్ద మనిషి దేవరకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే దోబిలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం దేనికి సంకేతమే పాలక ప్రతిపక్ష నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నందున ముగ్గురు రజక నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం అందుకు నిదర్శనమని వారన్నారు. 78 సం.లుగా బీసీలో రజక కులస్తులు ఉండటం చేత ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోక పోవడమే కాక విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందలేదు కనీసం ఇప్పుడైనా ఎంపీలు ఎమ్మెల్యేలు లోక్ సభలో అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించే విధంగా చూడాలని కోరారు. జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర , జిల్లా కమిటీ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా ముఖ్యసలహాదారులు మడెల్పాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య, దేవరకొండ మల్లేష్,దేవరకొండ రమేష్, పెలివెల్లి భారత్, రాజు,పి.శ్రీను ,పి.బాను,కాసర్ల రాజు, దేగెరి బాల్ రాములు, పి.శ్రీనివాస్, పోచంపల్లి చంద్రం, డి.మహేష్, డి.కనకయ్య ,సాతెల్లి ప్రశాంత్, పోచంపల్లి నాగరాజు ,పి.శ్రీనివాస్, పి.నర్సయ్య, డి.క్రాంతి ,కాసర్ల రాములుపి.చంద్రం ,బి.వెంకటేష్ , పి. భాను చందర్, పి.కర్ణాకర్, డి.మల్లేష్, డి.శ్రీను ,కోలిపాక శ్రీకాంత్, కె.శ్రీనివాస్ ,పి.బాల్, మిన్నలాపురం కుమార్, నర్సి , పి.చందు ,డి.బిక్షపతి , కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన




**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన కార్యక్రమం చెరుకూరి వారి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపల్ దేవా గౌరవాధ్యక్షులు పాపాచారి అధ్యక్షత వహించగా వేవా జిల్లా అధ్యక్షులు గా కన్నోజు సువర్ణ ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ వజ్రాల కిరీటా చారి జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు ట్రెజరర్ రామడుగు ఆదిశేషు చినుముల శ్రీనాథ్ నందిగామ వీరభద్ర చారి జుజ్జూరి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది.రాష్ట్ర బాధ్యులుగా తడక మల్ల సీతారామాచారి ఉరిమెళ్ళ సునంద ని ఎన్నిక చేయడం జరిగింది. విశ్వకర్మ ఉద్యోగులు విశ్వకర్మ అభివృద్ధికి కృషిచేసి ఆదుకుంటామని గతంలో వరద బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేసి తమ వంతు బాధ్యతగా ఆదుకున్నామని అదేవిధంగా భవిష్యత్తులో కూడా ఆదుకుంటామని కన్నోజు సువర్ణ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. సమావేశ అధ్యక్షులు గౌరవాధ్యక్షులైన పాపాచారి విశ్వకర్మ ఐక్యతకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు తుంపాల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన

ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 16( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామానికి చెందిన వీరమల్ల వెంకటేష్ వృత్తిరీత్యా కల్లుబండి నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు అతని ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ లో కాలు విరిగిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తక్షణమే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తమై బాధిత కుటుంబానికి ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ 30000/ ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ క్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు వనబోజనలు....



**కొండాపూర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ కాలనీ లో నిర్వహించిన కాపు మరియు మున్నూరుకాపు సంఘాల వనబోజనాలు ఐక్యమత్యాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. .కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమంటోలు అందజేసారు. కొండాపూర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలుగా వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి కాపు. మున్నూరు కాపు లను ఒకే వేదికపై తీసుకువచ్చి కుటుంబ సభ్యులుగా కలిసి ఉంటున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని డివిజన్ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కంటెస్టెంట్ ఎంపీ గాలి అనిల్ కుమార్. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్. సుప్రజ గ్రూప్ చైర్మన్ టి. ప్రవీణ్ . గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాఘవరావు. ప్రీతం. కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్. వెంకటరమణ. వెంకటేష్. శ్రీను .చందు. జనార్దన్. సంస్కృతి స్కూల్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ . తిరుపతి రెడ్డి. విజయ . ఆదిలక్ష్మి.దేవిక. రమా. శ్రీదేవి. మాధవి. కాపు మునురుకాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

బిషప్ దమన్ కుమార్




**నల్గొండ నవంబర్ 16 ప్రభాత సూర్య** వైద్య పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్లు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి నల్గొండ నవంబర్ జిల్లా కేంద్రంలోని దుప్పలపల్లి రోడ్డు సాంఘిక సేవ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్విని చేసుకోవాలని బిషప్ దమన్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా వైద్యాధికారి సహకారంతో మాన్యం చిలక హెల్త్ సెంటర్ సిబ్బందితో ఎన్ డి ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ పాదర చిన్నప్పరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా అభినందనీయమని ఎంతోమంది ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్టణ ప్రజలకు ఎంతో అవసరమని తెలిపారు. బిషప్ జన్మదిన సందర్భంగా ఆయనను సాల్వలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, డాక్టర్ తరుణ్, డాక్టర్ హిమా వర్షిని, మాన్యం చల్క ప్రాథమిక హెల్త్ సెంటర్ సిబ్బంది చర్చి కౌన్సిల్ శౌరిరాజు కిరణ్ శౌరెడ్డి, మరెడ్డి, ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బిపి పరీక్షలతోపాటు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.

## నస్తీపూర్ లో వైభవంగా కట్టమైసమ్మ కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 16 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తిపూర్ గ్రామంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య కట్టమైసమ్మ కాలభైరవ బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం శివసత్తుల విన్యాసాలతో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 16( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన శికిలమెట్ల బిక్షపతి– ప్రశాంతి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమనికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో వీరమల్ల ఓంకార్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, శికిల మెట్ల యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చౌటుప్పల్. నవంబర్ 16. ప్రభాత సూర్య: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షపరులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద నైవేద్యాన్ని దేవుడికి సమర్పించారు. అనంతరం తన చేతుల మీదుగా అయ్యప్ప స్వామి మాలదారులకు, భక్తులకు అన్నదాన సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవాలయంలో అన్న ప్రసాద వితరణ దాతలుగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్ దంపతులు కుమార్తె భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బొబ్బిళ్ళ మురళి, గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు,





దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, చింతల సాయిలు, అంతటి రాము గౌడ్, వెలగా రాజశేఖర్ రెడ్డి, గుండు మల్లయ్య గౌడ్, తిరుపతి రవీందర్, బాబా షరీఫ్, ఎస్కే జానిబాబు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పెద్ద గోనీ రమేష్ గౌడ్, చెనగోనిఅంజయ్య గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్, సోమవరపు సత్తయ్య, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుజ్జుల రవీందర్ రెడ్డి, బోడిగే బాలకృష్ణ గౌడ్, పస్తం గంగా రాములు, గుర్రం వెంకటేశం, తూర్పాటి శంకర్ గురుస్వామి, సుక్క సుదర్శన్ స్వామి, గుత్తికొండ సుధీర్, మోపర్తి దేగేశ్వరరావు, కిలారి వెంకటరమణ, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి, అయ్యప్ప దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం ప్రజా స్వామీ కరించబడాలి

-మట్టిపువ్వు పుస్తకఆవిష్కరణ సభలోప్రొ.జయదీర్ తిరుమల రావు



ఖమ్మం( సూర్య ప్రతినిధి) సాహిత్యం ప్రజా స్వామీ కరించబడాలివర్గ దృక్పథం తో చరిత్ర ను స్థిరీకరణ చేయాలని ప్రఖ్యాత సాహితీ వేత్త ప్రొ. జయదీర్ తిరుమల రావు పరచయితలకు పిలుపు నిచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగిన ఎన్.తిర్మల్ స్వీయ కవితా సంపుటి "మట్టి పువ్వు"పుస్తకం ఆవిష్కరణ అనంతరం సభలో ప్రసంగించారు. సాహిత్యం సామాజిక వాస్తవికతను సమతుల్యతను వ్యక్తంచేయాలని అన్నారు.స్వీయ జీవిత వచనం లో రాయడం అవసరమని అన్నారు.పాటక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని రాయాలని అన్నారు. రచయిత ప్రతి అక్షరం సమాజానికి ఉపయోగపడేలా పుస్తకాలు ఉండాలన్నారు. ప్రజాస్వామీకరించిన రచయిత స్వీయ చరిత్ర రాయకపోతే చరిత్ర కూడా వక్రీకరించబడే అవకాశం ఉందని అన్నారు.తర్జమా అంటే బాష వ్యక్తీకరణ మాత్రమేకాదుబాషను ప్రజలు కు చేరవేసే పనితనం రచయిత కుండాలన్నారు.మట్టి పువ్వు స్వీయ వచన సంపుటి తిర్మల్ కాలం నుండి ప్రయోగాత్మక స్వీయ నిజ చరిత్ర గా నిలబడుతుంది అన్నారు.సెల్ పోను ఫేస్ బుక్ లే వ్యాపకం అయిన చోట రచయితల పాత్ర అవసరం సమాజానికి చాలా ఉందని అన్నారు.తెలంగాణా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ తిర్మల్ ఉద్యమాల నుండి ఎదిగిన కవి రచయిత ఆయన సామాజిక ఉద్యమాలనుండి పుట్టిన రచయిత అని అన్నారు.ఎవరికి వారు జ్నాన సంస్కారం కలిగి ఉండాలని ప్రత్యామ్నాయ సాహిత్య సృష్టి జరగాలనికోరారు.సామాజిక దర్పనం గా తిర్మల్ సాహిత్యం చరిత్ర కు నిలబడుతుంది అన్నారు.అక్షరం చరిత్రకు నిలబడుతుందని అన్నారు.ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ తిర్మల్ మట్టిపువ్వు ఓ సామాజిక లక్ష్యం తో రాశారని అందులో ఆయన చరిత్ర కంటే ప్రజలు అందరి చరిత్ర గా రచన కనపడుతుంది అన్నారు.ప్రజారచయిత జీవన్ మాట్లాడుతూ సామాజిక దర్పణంగా మట్టి పువ్వు నిలబడుతుందని అన్నారు. ప్రముఖ కదా రచయిత హనీఫ్ అద్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలోప్రొ.గూడూరి మనోజా ప్రముఖ కవి డాక్టర్ దిలావర్ సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అవునూరి మధు సాహితీ స్రవంతి మాజీకన్వీనర్ కపిల రాంకుమార్ వికాస వేదిక జిల్లా కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ ప్రముఖ రచయిత సిహెచ్. ఆంజనేయులు పుస్తకం రచయిత ఎన్.తిర్మల్ తదితరులు ప్రసంగించారు. సభకు ముందు ఇటీవల మరణించిన కవి అందెశ్రీ ఉపాద్యాయ నేత కె. నారాయణ లకు సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించింది.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు

తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిన అధికారులు

బాల్యవిహాలపై అధికారులు

అవగాహన సదస్సులు నిర్వహించాలి.

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 16: నర్సాపూర్ పట్టణ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న బాల్య వివాహాన్ని నర్సాపూర్ ఐసిడిఎస్ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు,పోలీసులు కలిసి అడ్డుకున్నాడు. ఈ సందర్భంగా ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగిని అన్నపూర్ణ మాట్లాడుతూ కాసాల గ్రామానికి చెందిన మైనార్ అమ్మాయికి, షాదుల్ నగర్ గ్రామానికి చెందిన అబ్బాయికి నర్సాపూర్ పరిధిలోని ఒప్రైవేటు ఫంక్షన్ హాల్ లో వివాహం జరుగుతుందని తెలిసి ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు, చిల్డ్రన్ ప్రొటెక్షన్ అధికారుల ఆధ్వర్యంలో ఈ వివాహాన్ని నిలుపుదల చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఇరు వర్గాల కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. అలాగే సమాజంలో అబ్బాయి కానీ, అమ్మాయికి గాని ఇరువురికి సరైన వయసు వచ్చిన తర్వాతనే తల్లిదండ్రులు పెళ్లిలకు పూనుకోవాలని, ఒకవేళ మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే బాల్యవివాహాళ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఐసిడిఎస్, చిల్డ్రన్ ప్రొటెక్షన్, పోలీసు వారు తల్లిదండ్రులకు తెలుపడం ఏమనగా అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని లేనియెడల జీవితంలో వారికి చాలా సమస్యలు ఎదురవుతాయి అని, ఎదిగి ఎదగని వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేస్తే భార్యాభర్తల మధ్యన



విభేదాలు రావడం కానీ, వయసు రిత్య వ్యత్యాసం గాని, పెళ్లయిన తర్వాత అమ్మాయికి హెల్త్ పరంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతాయని, సమాజంలో పెద్దలు, తల్లిదండ్రులు, పంతులు, పాస్టర్లు ఆలోచన చేసి పెళ్లిళ్లు చేయవలసిందిగా ఆయా శాఖల అధికారులు కోరారు. ఒక పెళ్లి అర్థాంతరంగా మధ్యలో ఆగిపోతే, తల్లిదండ్రుల మనోవేదన ఎంత ఇబ్బందిగా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేసి పెళ్లిళ్ల ముహూర్తాలు నిర్ణయించవలసిందిగా ప్రభుత్వ అధికారులు కోరుతున్నారు. గ్రామాలలో బాల్య వివాహాల పైన అవగాహన సదస్సులు నిర్వహిస్తే బాగుంటుందని, లేనియెడల పెళ్ళికి ముందు అధికారులు వెళ్లి పెళ్లిని నిలుపుదల చేస్తే తాళి కట్టే సమయంలో పెళ్లిళ్లు నిలుపుదల చేస్తే పెళ్లి కోసం పెట్టిన ఖర్చంత వృధా అవుతుందని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు బాల్య వివాహాల పైన గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అర్థమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తిన్నింటివాసాలు లెక్కపెడుతున్న కల్వకుంట్ల కవిత

హరీష్ రావుకు రెడ్డిపల్లి లో భూమి ఉంటే

డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు పంచి పెడతాం

:మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 16 : మెదక్ జిల్లాలో జన జాగృతి పేర జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్వహిస్తున్న కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పై చేసిన వ్యాఖ్యలపై మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ఘాటుగా స్పందిస్తూ నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రెస్మీట్లో కవిత ఎవరో రాయించిన స్క్రిప్ట్ ఆధారంగా హరీష్ రావు పై లేనిపోని ఆరోపణలు చేసిందని ఆయన అన్నారు. ఇకపోతే రెడ్డిపల్లి గ్రామంలో హరీష్ రావుకు 400 ఎకరాల భూమి ఉంటే బిఆర్ఎస్ నాయకత్వమే ఆ భూమిని పేద ప్రజలకు పంచిపెడతామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కవితకు జాగృతి కార్యకర్తలు 6000 మంది కూడా లేరని,అయినా కూడా జాగృతి నాయకులు ఎగిసి ఎగిసి పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి లక్షలలో కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయినా కూడా మీరు మాట్లాడుతున్న మాటలకు మాజీ సీఎం కేసీఆర్ కూతురు అని మీ మీద జాలి చూపిస్తున్నామని ఆయన అన్నారు. అని లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా మీరు రోడ్డు ఎక్కరని సందర్భంగా వార్నింగ్ ఇచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు తలుచుకుంటే మిమ్మల్ని ఎక్కడికక్కడ రోడ్లపైనే అడ్డుకుంటారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరికలు జారీ చేశారు. మాజీ మంత్రి




హరీష్ రావు తండ్రి చనిపోయి బాధలో ఉంటే ఆయనపై కవితమ్మ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీలో ఉండి, పార్టీ తిండి తిని ఎదిగిన మీరు, మద్యం కుంభకోణంలో ఇరికి బిఆర్ఎస్ పార్టీకి మాయని మచ్చ తెచ్చారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిమ్మల్ని పార్టీకి దూరం పెట్టారని ఆయన గుర్తు చేశారు . అధికార కాంగ్రెస్ పార్టీ వదిలిన బాణమే కవిత అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎదుర్కోలేక ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం ఏంటని, అంటే కాంగ్రెస్ పార్టీకి కవితకు ఎక్కడొ ఒక దగ్గర సంబంధాలు కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా కవిత బుద్ధి మార్చుకొని బిఆర్ఎస్ నాయకులను విమర్శించకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పోరాటం చేయాలని ఆయన గుర్తు చేశారు. లేదంటే మొగ్గలోనే వేను తిరిగే పరిస్థితి కవిత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు.

# గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నూతన జాక్ ఏర్పాటు

-జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక


ఖమ్మం( సూర్య ప్రతినిధి )లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా 1/70,2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్ గిరిజనులకు కేటాయించాలని పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో జడ్పీటీసీ జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ అక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ టీ ఎస్ టీ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ బోడ లాలు నాయక్ భట్టు జుంకీలాల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్ వెంకటేశ్వర్లు లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్ మోహన్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్ న్యాయవాది రమేష్ పూర్ణ చందర్ నాయక్ బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు,టిజిటిటీఎఫ్ శంకర్ నాయక్ కిషన్ మాలు,పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్,టీపీటీఎఫ్



హరిలాల్ గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్ వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ సేవ్య నాయక్ రవి భాస్కర్ మోతీలాల్ లచ్చు,హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న


టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్



హస్తినాపురం, నవంబర్ 16( ప్రభాత సూర్య): హైదారాబాద్ లోని హస్తినాపురం విశ్వేశరయ్య ఇంజనీర్స్ కాలనీలో నాంపల్లి మండలం మాజీ ఎంపీపీ జడ్పీటీసీ సభ్యులు ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి నూతన గృహ నిర్మాణం చేసి ఆదివారం రోజున గృహ ప్రవేశం నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మహ్మద్ జమీల్, మహ్మద్ హమీద్ అన్సారీ, ఫరీద్, నయీం, ఈసుబ్, సాధక్, షబ్బీర్, అమర్, రేహాన్, జోయ, నమ్ర, మహీన్ తదితరులు పాల్గొన్నారు.

## మనుమడు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన తాత

కాలకృత్యాలకు వెళ్ళొస్తానంటూ తప్పిపోయిన విద్యార్థి



ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 16: హత్నూర మండలం బోరుపట్ల గ్రామానికి చెందిన పొట్ల చెరువు శ్రీనివాస్ అనే వ్యక్తి తన కూతురు కుమారుడు పుట్టి గురు ప్రసాద్(15) ను మండల కేంద్రమైన హత్నూరలోని ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు. తేదీ 14.11.2025 రోజున హాస్టల్కు పంపిద్దామని తన మనవడిని బోరు పట్ల గ్రామం నుండి తనతోపాటు తన మనవడిని బస్సులో తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో దౌల్తాబాద్ బస్టాండుకు వెళ్లగానే హత్నూరకు వెళ్లడం కోసం ఆటో ఆటో ఎక్కామని తెలిపారు. వెంటనే మనమడు కాలకృత్యాలు తీర్చుకుంటానంటూ తనకు చెప్పి కాసాల గ్రామం వైపుకు వెళ్లడని, ఉదయం 10 గంటలైనా తిరిగి ఆటో వద్దకు రాలేదని, అప్పుడు తాను చుట్టుపక్కల వెతికిన తన మనవడు కనిపించ లేదని, చుట్టుపక్కల గ్రామాలతో పాటు తమ బంధువుల వద్ద వెతికిన తన మనవడి ఆచూకీ లభించలేదని, తన మనవడికి మాటలు సరిగా రావని, తన మనుమడు వెళ్లేటప్పుడు పింక్ కలర్ స్వెటర్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ వేసుకొని ఉన్నాడని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తను ఇచ్చిన ఫిర్యాదును దృష్టిలో పెట్టుకొని తన మనవడిని వెతికి ఇవ్వవలసిందిగా పోలీసులను మల్లేశం కోరారు.

## దక్ష ప్రజాపతి మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమ్మరుల భోజన వన మహోత్సవం



ఖమ్మం( సూర్య ప్రతినిధి) ఖమ్మం నగరం ఎమ్ వెంకటాయపాలెం సమీపంలోని దరిపల్లి అనంతరాములు మామిడి తోటలో ఖమ్మం జిల్లా కుమ్మరుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల కుల బంధువులు దక్ష ప్రజాపతి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు నిర్వహించిన కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనభోజన కమిటీ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ ఉపాధ్యక్షులు మొగిలిచర్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ వెంకటరమణ శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు ప్రోగ్రాం ఆర్గనైజర్ కానుగుల రాధాకృష్ణ నాంపల్లి పాపారావు ఇలాసాగరపు ప్రసాద్ కొలిచలం చిరంజీవి కొత్తపల్లి సర్వయ్య దరిపల్లి భాస్కర్ రాచర్ల రాజు పోరళ్ల కృష్ణ గుమ్మిడెల్లి సైదారావు కానుగుల వేణు శాతరాజు పల్లి చందు వరికొల్లు నగేష్ వరికొల్లు లక్ష్మీనారాయణ సలహాదారులు కొల్లూరి పరుశురాములు ఎల్ఐసి భద్రయ్య దునుకు వేలాద్రి పాల్గొని ముఖ్యఅతిథిగా హాజరైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను సన్మానించారు.

## డైలమాలో కమలం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎదురైన ఓటమి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు వాస్తవ పరిస్థితిని తెలిసేలా చేసినట్టుంది. జూబ్లీహిల్స్ ఫలితం వెలువడిన తర్వాత కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. సాధారణంగా కేటీఆర్ రేవంత్ రెడ్డి ప్రస్తావన వస్తే చాలా పరుషమైన పదజాలం వాడుతుంటారు. అంతకుముందు అధికారంలో ఉన్నప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ నాయకుల మీద ఇదే స్థాయిలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసేవారు. పరుషమైన పదజాలం వాడేవారు. 2023 అసెంబ్లీ, 2024 పార్లమెంటు, కంటోన్మెంట్ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ కేటీఆర్ తన ధోరణి మార్చుకోలేదు.ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలోనూ కేటీఆర్ అదే స్థాయిలో దూకుడు కొనసాగించారు. తన అభ్యర్థిగా విస్తృతంగా ప్రచారం చేశారు.. ప్రధాన మీడియాకు విస్తృతంగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఇతర మాధ్యమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ స్థాయిలో కేటీఆర్ మీడియాను వాడుకున్నప్పటికీ.. ఉపయోగం లేకుండా పోయింది. పైగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సరికొత్త బెంచ్ మార్క్ సృష్టించారు. మెజారిటీలో సరికొత్త రికార్డులను నెలకొల్పారు.గులాబీ పార్టీ ఓడిపోయిన తర్వాత కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. అయితే ఈసారి వాస్తవంలోకి వచ్చి కేటీఆర్ అసలైన విషయాలను చెప్పారు. 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ పార్టీకి 0 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ చేరి సమానంగా పార్లమెంటు స్థానాలను దక్కించుకున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని కమలం పార్టీ నాయకులు ప్రచారం చేసుకున్నారు. కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు వచ్చేసరికి కమలం పార్టీ నాయకులు చెప్పింది మొత్తం అబద్ధమని తేలిపోయింది . అంతేకాదు కమలం స్థానం కూడా మూడో స్థానానికి దిగజారిపోయింది.సరిగా ఏడాదికి మించి సమయం గడిచిన తర్వాత తెలంగాణలో పరిస్థితులు మారిపోయాయి. బిజెపి స్థానంలోకి గులాబీ పార్టీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి.. ఆస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. కానీ బిజెపి మాత్రం తన రెండవ స్థానాన్ని గులాబీ పార్టీకి త్యాగం చేసింది. ఇదే అర్థం వచ్చేలా కేటీఆర్ మాట్లాడారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా.. వచ్చిన ఓట్ల ద్వారా తాము సంతృప్తితో ఉన్నామని.. కాంగ్రెస్ పార్టీకి తామే ఆల్టర్నేటివ్ అని తెలంగాణ ప్రజలు గుర్తించారని కేటీఆర్ పేర్కొన్నారు..

# విద్యా వ్యవస్థను పట్టించుకోని కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

కళాశాలలు, స్కూల్స్ ఎక్కువగా లేవని, మన యూనివర్సిటీల మీద అప్పుడు ఎక్కువ ఫోకస్ చేయలేదుమన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత విద్యా వ్యవస్థలో మనం ఏం సాధించుకున్నామో మాట్లాడుకుందామన్నారు. ఇది రాజకీయాలతో సంబంధం లేని అంశమైనా మనం ఏం మాట్లాడిన రాజకీయమే అవుతుందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో విద్యా వ్యవస్థ బాగా లేదని కాంగ్రెస్ ఆరోపించిందన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులు చేస్తామంటూ అధికారంలోకి వచ్చి.. రెండేళ్లైనా ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు లేదన్నారు. రెండేళ్లలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఇంకా ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. ఒక విద్యా కమిషన్ వేశారని, అది మంచి నిర్ణయమే అయినా కానీ విద్యా కమిషన్ ఏం చేస్తోందన్నారు. ఆదివాసీలు, మహిళల విద్యా పట్ల వివక్ష కొనసాగుతోందన్నారు. ప్రజా క్షేత్రంలో తిరుగుతుంటే ఈ సమస్య మనకు స్పష్టం గా తెలుస్తోందన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోయిన సరే ఆడపిల్లలకు చదువు ఆపేస్తున్నారన్నారు. మగ పిల్లల చదువుల కోసం అప్పులు చేసైనా ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారని, కానీ ఆడపిల్లలను మాత్రం చదువు లేకుండా ఆపేస్తున్నారన్నారు. ఆడపిల్లల చదువు అనేది చాలా డెలికేటేడ్ సమస్య గా మారిందన్నారు. బస్సు లేకపోయినా, వీధి దీపం లేకపోయినా సరే ఆడపిల్లల చదువు ఆపేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా సరే అది ఆడపిల్లల చదువుకు లింక్ అయి ఉంటుందన్నారు. అందుకు నిజామాబాద్ లో జరిగిన సంఘటన ఉదాహరణగా చెప్పుకోవాలన్నారు. నిజామాబాద్ లో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తే మహిళలకు కూడా ఉద్యోగాలు వచ్చాయన్నారు. కానీ మహిళ ఉద్యోగులకు సపరేట్ బస్సు వేస్తేనే ఉద్యోగాలకు పంపిస్తామని తల్లితండ్రులు చెప్పారన్నారు. సేఫ్టీ లేకుండా వాళ్లను ఉద్యోగాలకు పంపించలేమని చెప్పారన్నారు. అంటే ప్రభుత్వం ఆడపిల్లల విద్య, ఉద్యోగానికి సంబంధించి సపరేట్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేరయ్యే సిస్టమ్ లో కూడా ఆడపిల్లల విషయంలో భారం పడుతోందన్నారు. అందుకే కమ్యూనిటీ, జెండర్ స్పెసిఫిక్ గా చర్చ జరగాలన్నారు.

**విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు..**

విద్యావేత్త పరంజ్యోతి మాట్లాడుతూ అంగన్ వాడీ నుంచి యూనివర్సిటీ వరకు విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ సిస్టమ్ లో రీ బర్త్ ఉండాలన్నారు. ఇప్పటికీ కూడా 19 వేల మంది టీచర్లను భర్తీ చేయాల్సి ఉందన్నారు. విదేశాలతో పోల్చుకుంటే మన పరిస్థితి హృదయం ద్రవించేలా ఉందన్నారు. పాలసీ తయారు చేస్తున్న వాళ్లకు తరగతి గది లో ఎక్స్ పీరియన్స్ ఉండాలన్నారు. అంగన్ వాడీ నుంచి యూనివర్సిటీ వరకు పూర్తిగా మార్పులు రావాలన్నారు. ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్, న్యూట్రిషన్ మేనేజ్ మెంట్ పిల్లలకు తెలియాలన్నారు. సబ్జెక్ట్ లు పెరగాల్సి ఉందని, టీచర్లు కూడా అప్ డేట్ గా ఉండాలన్నారు. టీచర్లు తమ సమయంలో 40శాతం కూడా టీచింగ్ కు కేటాయించలేని పరిస్థితి ఉందన్నారు. వారిని వేరే యాప్ లు నింపాలంటూ టీచర్ల టైమ్ వేస్ట్ చేస్తున్నారన్నారు. టీచర్ల భర్తీ, యూనివర్సిటీల్లో రిక్రూట్ మెంట్ ఉండాలన్నారు. రీసెర్చ్ లు, ఇన్నోవేషన్ విషయంలో మనం చాలా వెనుకబడి ఉన్నామన్నారు. ఇవన్నీ కూడా మనల్ని చాలా బాధపెట్టే విషయాలన్నారు.

**విద్యా వ్యవస్థ లో చాలా మార్పులు రావాలి..**

మరో విద్యావేత్త వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మన విద్యా వ్యవస్థలో చాలా మార్పులు రావాల్సి ఉందన్నారు. ఇప్పుడు 60 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ కు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. టీచర్ల భర్తీని మొత్తం రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు రేషియో తో పోల్చాలన్నారు. పిల్లల విద్యా అంతా కూడా ఇప్పుడు రాజకీయమే అయ్యిందన్నారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ సంక్షోభం, ఎమర్జెన్సీలో ఉందన్నారు. ఇప్పుడు జాగృతి వద్దకు సమస్య వచ్చిందంటే తల్లి వద్దకు వచ్చిందని నేను భావిస్తున్నానన్నారు. ప్రభుత్వ విద్య మీద మనం విశ్వాసం కల్పించకపోవటంతోనే ప్రైవేట్ కు వెళ్తున్నారన్నారన్నారు. 37 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ కు వెళ్తున్నారన్నారు. ఏడాదికి 50 వేల కోట్ల వరకు విద్యార్థుల తల్లితండ్రుల నుంచి ప్రైవేట్ కు వెళు‌తున్నాయన్నారు. స్కూల్ లో ఉన్న పిల్లలకు టీచర్లను లెక్కించటం సరికాదన్నారు. గ్రామంలో ఉన్న పిల్లలకు టీచర్లను లెక్కించాలన్నారు. అలాగే పిల్లలను, పిల్లల తల్లితండ్రులను టీచర్లను గౌరవించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలను పటిష్టపరచటంలో మనం ఫెయిలయ్యామన్నారు. అమెరికా, యూరోప్ లాంటి దేశాల్లో నెబర్ ఉడ్ స్కూల్ అనే విధానం ఉందన్నారు. తప్పకుండా నెబర్ ఉడ్ స్కూల్ వెళ్లాలనే నియమం ఉందన్నారు. పిల్లలు ఎక్కువగా ఉన్న స్కూళ్లలో అన్ని రిసోర్స్ ఉంచాలన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లపై గత ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. కానీ 60 లక్షల్లో 4 లక్షల మంది మాత్రమే 4 రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతారన్నారు. ఇది పిల్లలందరికీ సమానమైన విద్య అందించే ప్రక్రియ కాదన్నారు. గద్వాల్ జిల్లా గట్టు మండలంలో ట్రాన్స్ పోర్ట్ లేదని, దీంతో అక్కడ గ్రామాల్లో పిల్లలు చదువుకోలేని పరిస్థితి ఉందన్నారు. అది డ్రాప్ అవుట్స్ కాదు.. ప్రభుత్వం చేస్తున్న పుష్ అవుట్స్ అన్నారు. ఈ పరిస్థితి మొత్తంలో మార్పు రావాల్సి అవసరముందన్నారు. తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ ఈ అంశాల మీద పోరాడుతుందని భావిస్తున్నామన్నారు.సదస్సులో టీ జే టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోరం వీరభద్రరావు, జాడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బూర్ల రమేశ్, కోశాధికారి ఘనపురం దేవేందర్,తానిపర్థి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలపై ఫోకస్?!

-మొదటిపేజీ తరువాయి

అధికారులను నియమించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రత్యేక అధికారుల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లో పాలన కొనసాగుతోంది. దీంతో కేంద్రం నుంచి ఏడాదికి రూ.1,500 కోట్లకుపైగా రావాల్సిన నిధులు ఆగిపోయాయి. దీంతో అక్కడ పాలన వ్యవస్థ కుంటుపడింది.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అధికారికంగా కల్పించి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో ముందుకు వెళ్తున్నాయి. అయితే రిజర్వేషన్ల అమలు కోసం పక్కా ప్రణాళికతో వెళ్లుతున్న ప్రభుత్వానికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనకు వీలుగా అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకొచ్చినా ఆర్డినెన్స్ తెచ్చినా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మోకాలు అడ్డుతూ వస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

**డిసెంబర్ చివరిలోపు ఎన్నికలు**

రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండల పరిషత్తు అధ్యక్షులు, 565 జిల్లా పరిషత్తులు, 5,749 ఎంపిటీసీలు, 12,733 పంచాయతీలు, లక్షా 12 వేల 288 వార్డు సభ్యులకు జరగాల్సిన ఎన్నికలు అర్థాంతరంగా ఆగాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడంతో రాష్ట్రవ్యాప్తంగా సానుకూల వాతావరణం ఏర్పడింది. ఇది కాంగ్రెస్‌కు లాభం చేకూరుస్తుందని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల చివర లోపల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై స్పష్టత లేకపోవడం, న్యాయస్థానంలో కేసు పెండింగ్ ఉండడం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని రేపు జరగనున్న కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ సమావేశంలో తీసుకునే నిర్ణయం మేరకు ముందుకు వెళ్లాలని యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

కేసు విచారణలో ఉన్నందున చట్ట ప్రకారం అధికారికంగా వెంటనే అమలు వీలుకాకపోతే పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈ అంశంపై కూలంకుశంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే విషయం తెలియాల్సి ఉంది.

దిల్లీలోకి వెళ్లిన సీఎం, డిప్యూటీ సీఎం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించిన నవీన్‌యాదవ్‌ను, ఆయన విజయానికి సీఎం రేవంత్?రెడ్డి నేతృత్వంలో కృషి చేసిన పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కాంగ్రెస్? అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే అభినందించారు. శనివారం నవీన్?కుమార్?ను వెంటబెట్టుకొని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్? వ్యవహారాల ఇన్?ఛార్జి మీనాక్షి నటరాజన్?, పీసీసీ అధ్యక్షుడు మహేశ్?కుమార్? గౌడ్?లు లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్?గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్?లను కలిశారు. వారికి పార్టీ అభ్యర్థి సాధించిన ఘన విజయం, అందుకోసం నాయకులు, శ్రేణులు శ్రమించిన తీరును వివరించారు.

## రాజీనామా దిశగా దానం, కడియం.. ఫిరాయింపుపై స్పీకర్ వేటు తప్పదని నిర్ధారణ

హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తర్వలో రాజీనామా చేస్తారని గాంధీ భవన్ వర్గా ల్లో చర్చ జరుగుతున్నది. ఇద్దరూ పార్టీ ఫిరాయించినట్టు సాంకేతిక, భౌతికపరమైన పక్కా అధారాలున్నాయి. వీరి మీ ద కూడా ఫిరాయింపుల చట్టం ప్రయోగించకుంటే న్యాయస్థానాలు శాసనసభ స్పీక ర్ విశ్వసనీయతను శంకించే ప్రమాదం ఉన్నదని న్యాయ నిపుణులు చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో వారిపై వేటు తప్పదనే ప్రచారం జరుగుతున్నది. మరో వైపు తమ విచారణకు రావాలని స్పీకర్ పంపిన నోటీసులను ఇప్పటికే వీళ్లిద్దరూ ధిక్కరించారు. విచారణకు హాజరు కాలేదు. స్పీకర్ నోటీసులపై స్పందించని వీరిపై అనర్హత వేటుపడే అవకాశం ఉన్నట్టు సమాచారం. దీంతో అప్రమత్తమైన ఇద్దరు స్పీకర్ నిర్ణ యం కంటే ముందే రాజీనామా చేస్తే హుందాగా ఉంటుందనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. ఇదే జరిగితే రాష్ట్రంలో మరో రెండు అసెంబ్లీ స్థానాలకు కూడా ఉప ఎన్నికలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**పది మంది ఫిరాయింపు**

బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎం సంజయ్ కుమార్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్‌లోకి గోడ దూకారు. తమ పార్టీ గుర్తు మీద గెలిచి మరో పార్టీలోకి ఫిరాయించిన ఈ 10 ఎమ్మెల్యేలపై ఫిరాయింపు చట్టాన్ని ప్రయోగించి అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. చర్యలు తీసుకోడానికి స్పీకర్ వెనకాముందాడటంతో బీఆర్ఎస్ తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్



పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఈ ఏడాది జూలై 31న సుప్రీంకోర్టు ఆదేశిం చింది. సుప్రీం ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 31లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వీరిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్ మినహా మిగతా 8 మంది ఎమ్మెల్యేలు స్పీకర్ విచారణకు హాజరయ్యారు. రెండు విడతల్లో 8 మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది. అనంతరం స్పీకర్ తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**వేటు కంటే రాజీనామా బెటర్**

బీఆర్ఎస్ గుర్తు మీద ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరిన అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు స్టార్ క్యాంపెయినర్‌గా కూడా ఉన్నారు. కారు గుర్తు మీద స్టేషన్ ఘన్‌పూర్ నుంచి గెలిచిన కడియం శ్రీహరి, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. తన కూతురు కడియం కావ్యకు కాంగ్రెస్ నుంచి హనుమకొండ పార్లమెంట్ నియోజకవర్గం టికెట్ ఇప్పించుకొని ఆమె కోసం పని చేశారు. కాంగ్రెస్ జెండాలు పట్టుకొని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని ఓడించాలని ప్రచారం చేశారు. పక్కా ఆధారాలతో దొరికిపోయిన ఈ ఇద్దరిపై వేటు తప్పదని సమాచారం. అందుకే వేటు కంటే రాజీనామా బెటర్ అని ఇద్దరూ ఆలోచిస్తున్నట్టు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా రాజీనామా చేయించడమే ఉత్తమమని యోచిస్తున్నట్టు సమాచారం. అయితే రాజీనామా ఎప్పుడు చేయాలనే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మాట్లాడనున్నట్టు తెలిసింది. సీఎంతో పాటు ఏఐసీసీ అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తుది నిర్ణయానికి రానున్నట్టు తెలుస్తున్నది.

**నేడు సుప్రీం కోర్టులో విచారణ**

సుప్రీకోర్టు విధించిన గడువులోగా ఫిరాయింపుదారులను విచారించి, వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమైన తెలంగాణ శాసనసభ స్పీకర్‌ది కోర్టు ధిక్కార నేరంగా పరిగణించి ఆయనపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. బీఆర్ఎస్ నుంచి గోడ దూకిన 10 మంది ఎమ్మెల్యేలపై ధర్మాసనం సూచించిన గడువులోగా ఎలాంటి నిర్ణయం తీసుకోనందున ధర్మాసనమే ఒక నిర్ణయం తీసుకోవాలని మరో పిటిషన్ వేసింది. ఈ రెండు పిటిషన్లు సోమవారం విచారణకు రానున్నాయి. జస్టిస్ గవాయ్ బెంచ్ కేసులను విచారించనున్నది. గతంలోనే బీఆర్ఎస్ వేసిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఈ ఏడాది జూలై 31న శాసనసభ స్పీకర్‌ను ఆదేశించింది. సుప్రీం ఆదేశాల ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ 31లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. కానీ స్పీకర్ ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ మరో రెండు పిటిషన్లు వేసింది.

## ఫ్యూచర్ సిటీలో ఫిల్మ్ స్టూడియోలు

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించినట్టు తెలిసింది. వచ్చే నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025'లో ఆయా సంస్థలతో ఒప్పందాలు చేసుకోనుంది.

**800 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ**

రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడి కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేటలో వంద ఎకరాల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'2025'ను నిర్వహించనుంది. ఇప్పటికే ఫోర్త్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. దీంతోపాటు యంగ్ ఇండియా స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు 800 ఎకరాలను కేటాయించనున్నారు. భారత క్రికెట్ దిగ్గజం కపిల్‌దేవ్ సారథ్యంలో ఈ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు కానున్నట్టు విశ్వసనీయ సమాచారం. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుపై కూడా స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి, టీజీఐఐసీ ఎండీ, ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక ఆధ్వర్యంలో ఎంఓయూ చేసుకోనున్నారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి మైదానంతోపాటు ప్రపంచ క్రీడా పోటీలు ఇక్కడే జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

**25 కీలక ప్రాజెక్టుల రోడ్ మ్యాప్స్**

ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌గా ప్రభుత్వం వర్గీకరించింది. రాష్ట్ర ఆర్థిక, అభివృద్ధి గమ్యస్థానం ఇదేనని ప్రభుత్వం భావిస్తోంది. 2047 నాటికి రాష్ట్ర ఎకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం.. ఈ సదస్సులో రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక పాలసీలు, మౌలిక సదుపాయాలను అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రపంచ దిగ్గజ సంస్థలకు వివరిస్తారు. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిటీ వంటి 25 కీలక ప్రాజెక్టులు, పెట్టుబడి అవకాశాల రోడ్ మ్యాప్‌లను ప్రదర్శిస్తారు.

**సందర్శకుల కోసం అదనంగా రెండు రోజులు**

రెండు రోజుల ఈ గ్లోబల్ సమ్మిట్‌లో జీఎంఆర్ స్పోర్ట్స్, మేఘా వంటి పలు సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేయనున్నాయి. సీఐఐ, క్రెడాయ్, నాస్కామ్ వంటి పరిశ్రమ సంఘాల నుంచి వంద మంది నిపుణులు, ప్రముఖులు, వక్తలు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ వేదిక సాధారణ ప్రజలు, విద్యార్థుల కోసం అదనంగా మరో రెండు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది. ఈ రెండు రోజులు కూడా సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులు వంటి కార్నివాల్ ఎక్స్‌పీరియన్స్ అందుబాటులోనే ఉంటుంది. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అనుమతి ఉంటుంది.

## తెలంగాణ విజన్‌ను ప్రపంచానికి చూపించబోతున్నాం



కందుకూరు

తెలంగాణ రైజింగ్ విజన్– 2047ను గ్లోబల్ సమిట్‌తో ప్రపంచానికి చూపించబోతున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్‌సిటీలో నిర్వహించ తలపెట్టిన గ్లోబల్ సమిట్–2025 ఏర్పాట్లను ఆదివారం పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు 2047 వరకు తెలంగాణ ఏ విధంగా ఉండబోతుందనే డాక్యుమెంట్‌ను ప్రపంచానికి వివరించబోతున్నామని పేర్కొన్నారు. డిసెంబరు 8, 9 రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైన రోజులుగా ప్రభుత్వం గుర్తించి ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని, అద్భుతమైన వాతావరణంతో పాటు తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉంటాయని గ్లోబల్ సమిట్ ద్వారా ప్రపంచం నలుమూలల నుంచి తరలివచ్చే పారిశ్రామికవేత్తలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు జయేశ్‌రంజన్, సందీప్‌కుమార్ సుల్తానియా, వికాస్‌రాజ్, శశాంక, నర్సింహారెడ్డి, కృష్ణభాస్కర్, ముషారఫ్ అలీ, విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీపీ సునీతారెడ్డి, పలు శాఖల అధికారులతో పాటు నాయకులు కేఎల్‌ఆర్, ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ ఒక పేరు కాదు.. బ్రాండ్

హైదరాబాద్

'రామోజీ అనేది ఒక పేరు కాదు.. ఒక బ్రాండ్. ఈ బ్రాండ్‌ను కొనసాగించాల్సిందిగా కోరుతున్నా' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఆదివారం జరిగిన రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. "రామోజీరావు ఏ విలువలను, ఏ సంప్రదాయాలను తెలుగు ప్రజలకు అందించారో.. ఆ మేరకు రాణించిన వారిని గుర్తించాలని.. పురస్కారాలు ప్రదానం చేసి కొత్త తరానికి స్ఫూర్తినివ్వాలని తలపోసిన రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ కిరణ్‌ను, కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ కుటుంబ సభ్యులు ఈరోజు ఈ సంస్థలన్నింటినీ సమర్థంగా నిర్వహిస్తుండడంతో.. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి అవి ఒక గర్వకారణంగా నిలబడ్డాయి. రామోజీ ఫిల్మ్ సిటీ, ఈటీవీ, ఈనాడు.. తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి ఒక గొప్ప గౌరవం. ఈ గౌరవాన్ని ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం ఉంటుంది.

**రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతం**

నాలుగు అద్భుతాల గురించి మనం మాట్లాడుకుంటే.. మొదటి వరుసలో చార్మినార్, రెండో వరుసలో గోల్కొండ, మూడో వరుసలో హైటెక్ సిటీ, నాలుగో అద్భుతంగా రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి ఒక గుర్తింపును తీసుకొచ్చాయి. ఆనాడు తెలుగు సినీ పరిశ్రమ నంది అవార్డులతో మొదలై.. ఈనాడు ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగింది అంటే.. ఈ ప్రాంతంలో కట్టిన స్టూడియోలే కాదు.. రామోజీ ఫిల్మ్ సిటీ కూడా ఎంతో తోడ్పాటునందించింది. అందుకే నేను చాలా సందర్భాల్లో చెప్పా.. టాలీవుడ్, బాలీవుడే కాదు.. హాలీవుడ్ కూడా ఈ రాష్ట్రానికి, ఈ నగరానికి, రామోజీ ఫిల్మ్ సిటీకి రావాలని. స్క్రిప్ట్ తీసుకొని రామోజీ ఫిల్మ్ సిటీ కాంపౌండ్‌కు వస్తే.. సినిమా మొత్తం పూర్తి చేసుకొని బయటకు వెళ్లేంతగా అన్ని రంగాల నైపుణ్యాలను ఇక్కడ కేంద్రీకృతం చేశారు. ఫిల్మ్‌సిటీ ఒక కళాఖండం. దీనికి చాలామంది సమస్యలు సృష్టించాలని ప్రయత్నించినా.. వాటిని అన్నింటినీ రామోజీరావు తట్టుకొని నిలబడి రాష్ట్రానికి గర్వకారణంగా తీర్చిదిద్దారు. అదే విధంగా'ఈనాడు' పత్రిక 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.

# రాజధానిలో అన్ని బీసీ కులాలకు భూములు కేటాయించాలి

**రాజధానిలో బిసిలకు వాటా కోసం రాష్ట్రస్థాయి పోరాటానికి సిద్ధం**

**త్వరలోనే బిసి సంఘాలు, బిసి పెద్దలతో చర్చా వేదిక**

**కార్తీక వన మహోత్సవంలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్**



మంగళగిరి

రాజధానిలో బిసిల్లోని అన్ని సామాజిక వర్గాలకు భూములు కేటాయించి ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరిలో జరిగిన కార్తీక వనమహోత్సవంలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న తీవ్ర అన్యాయంపై, ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిపై తన గళాన్ని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటింది. 12 ఏళ్లు గడుస్తున్నా, ఇంతవరకు మన రాజధానికి ఒక చట్టబద్ధమైన గెజిట్ నోటిఫికేషన్ తీసుకురాకపోవడం గత, ప్రస్తుత పాలకుల చేతకానితనానికి నిలువుటద్దం. రాజధానిపై స్పష్టత ఇవ్వకుండా, పెట్టుబడుల పేరుతో మాయాజాలం సృష్టిస్తూ, ప్రజల భవిష్యత్తుతో, ముఖ్యంగా రాష్ట్రానికి వెన్నెముక అయిన బీసీల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు," అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు, రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అడుగడుగునా అన్యాయానికి, అవమానానికి గురవుతున్నారు. వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. అందుకే, మా భారత చైతన్య యువజన పార్టీ ఒకటే డిమాండ్ చేస్తోంది. రాజధాని అమరావతిలో, పెత్తందార్లకు కాకుండా, ఈ రాష్ట్రానికి పునాది అయిన బీసీలలోని ప్రతి సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించాలి. ప్రతి కులానికి వారి సంస్కృతిని, గౌరవాన్ని ప్రతిబింబించేలా ఆత్మగౌరవ భవనాలు, సాంస్కృతిక భవనాలు, మన యువతకు ఉపాధినిచ్చే నైపుణ్య శిక్షణా కేంద్రాలు ప్రభుత్వమే తన సొంత ఖర్చుతో నిర్మించి ఇవ్వాలి. ఇది మేము అడుగుతున్న డిమాండ్ కాదు, ఇది బీసీల హక్కు," అని రామచంద్ర యాదవ్ ఉద్ఘాటించారు. "ఈ అన్యాయాన్ని ఇక చూస్తూ ఊరుకోము. బీసీల హక్కుల సాధన కోసం, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం, త్వరలోనే బీసీవై పార్టీ ఆధ్వర్యంలో, అన్ని బీసీ కుల సంఘాలు, మేధావులు, పెద్దలతో రాష్ట్రస్థాయిలో ఒక భారీ చర్చా వేదికను ఏర్పాటు చేసి, భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటిస్తాం. ఇది కేవలం ఒక పార్టీ పోరాటం కాదు, ఇది బీసీలందరి ఉమ్మడి పోరాటం. ఈ పోరాటానికి బీసీలంతా ఏకమై, అండగా నిలవాలి. మీ అందరి పక్షాన, ముందుండి ఈ యుద్ధాన్ని నడిపించే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

# మంత్రి పదవులకు 'ఫార్ములా'

పట్నా

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సొంతం చేసుకున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి(ఎన్డీయే) మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. నూతన మంత్రివర్గం కూర్పుపై బీజేపీ, జేడీ(యూ)తోపాటు కూటమి పక్షాల మధ్య తొలి దశ చర్చలు ఇప్పటికే ముగిశాయి. మంత్రి పదవుల పంపకంపై ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు ఒక ఫార్ములాపై అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది. ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి చొప్పున తీసుకోవడమే ఈ ఫార్ములా సారాంశం. ఈ లెక్కన ఎన్నికల్లో బీజేపీ 89 సీట్లు సాధించింది కాబట్టి ఫార్ములా ప్రకారం ఆ పార్టీకి 14 మంత్రి పదవులు లభిస్తాయి. జనతాదళ్(యునైటెడ్)కు సైతం ఇదే సూత్రానికి అనుగుణంగా మంత్రి పదవులు కేటాయిస్తారు. ఎలాంటి గందరగోళానికి, వివాదానికి తావులేకుండా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని ఎన్డీయే పక్షాలు నిర్ణయానికి వచ్చాయి. ఎవరెవరికి ఏయే శాఖలు కేటాయించాలన్న దానిపై మరోసారి చర్చించబోతున్నారు

**ఢిల్లీలో నేడు కీలక సమావేశం**

జేడీ(యూ) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్‌కుమార్ ఝా ఢిల్లీలో బీజేపీ పెద్దలతో చర్చలు పూర్తి చేసుకొని ఆదివారం పట్నాకు తిరిగివచ్చారు. ఆయన సోమవారం ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను కలుసుకోబోతున్నారు. జేడీ (యూ) శాసనసభాపక్ష సమావేశం ఏర్పాటుపై చర్చిస్తారు. సోమవారమే ఈ సమావేశం జరగనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీలో ఎన్డీయే పక్ష నాయకుడిని ఎన్నుకొనే ప్రక్రియను ఈ నెల 18వ తేదీలోగా పూర్తిగా చేయాలని నిర్ణయానికొచ్చారు. ఎన్డీయేలోని చిన్న పార్టీలు కూడా మంత్రి పదవులు ఆశిస్తున్నాయి. హిందుస్తానీ అవామీ మోర్చా నాయకుడు జితన్‌రామ్ మాంఝీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతోపాటు బీజేపీ పెద్దలతో సమావేశం కాబోతున్నారు. రాష్ట్రీయ లోక్‌మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుశ్వాహ్ ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. లోక్‌జనశక్తి పార్టీ(రామ్‌విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ సైతం బీజేపీ అధిష్టానంతో చర్చలకు సిద్ధమయ్యారు. మంత్రి పదవుల పంపకం విషయంలో ఎన్డీయే పక్షాల మధ్య కీలక భేటీ సోమవారం జరగనున్నట్లు సమాచారం.

**నేడు బిహార్ కేబినెట్ భేటీ**

బిహార్ 18వ అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల సంఘం బిహార్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ వేగం పుంజుకుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎత్తివేస్తూ నోటిఫికేషన్ జారీ చేయబోతున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వరలో సోమవారం కేబినెట్ సమావేశం జరుగనుంది. ప్రస్తుత 17వ శాసనసభను రద్దు చేస్తూ తీర్మానాన్ని ఆమోదిస్తారు. అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకొని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా సమర్పిస్తారు. ఆ తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎన్డీయే ప్రకటిస్తుంది. తమను ఆహ్వానించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తుంది.

**తదుపరి ముఖ్యమంత్రి నితీశ్ కుమారే?**

బిహార్ నూతన సీఎంతోపాటు మంత్రివర్గం ప్రమాణ స్వీకారం కోసం పట్నాలోని గాంధీ మైదాన్‌లో ఏర్పాట్లు మొదలయ్యాయి. ఈ నెల 19 లేదా 20వ తేదీన ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎన్డీయే వర్గాలు వెల్లడించాయి. మోదీ షెడ్యూల్‌ను బట్టి తేదీని ఖరారు చేస్తామని తెలిపాయి. బిహార్ సర్కార్ ప్రమాణ స్వీకారానికి మోదీపాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది. తదుపరి ముఖ్యమంత్రి నితీశ్ ప్రమా ణ స్వీకారం చేస్తారని జేడీ(యూ) నేతలు స్పష్టంచేస్తున్నారు. మరోవైపు కొత్త సీఎం ఎవరన్నదానిపై ఊహాగానాలకు ఇంకా తెరపడలేదు. నితీశ్ కుమార్‌కు మరోసారి అవకాశం ఇస్తారా? లేక బీజేపీ నాయకుడే సీఎం అవుతారా? అనేది అతి త్వరలో తేలిపోనుంది.

**18 మంది మంత్రుల ప్రమాణం?**

సాక్షి, న్యూఢిల్లీ: బిహార్‌లో ముఖ్యమంత్రితోపాటు 18 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం సాగుతోంది. ఉప ముఖ్యమంత్రి పదవి రేసులో మొత్తం నాలుగు పేర్లు వినిపిస్తున్నాయి. బీజేపీ నుంచి సామ్రాట్ చౌదరికి మరోసారి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అదే పార్టీ నుంచి రాంకృపాల్ యాదవ్, మంగళ్ పాండే కూడా రేసులో ఉన్నారు. లోక్ జనశక్తి(రామ్‌విలాస్), రాష్ట్రీయ లోక్‌మోర్చా కూడా బిహార్ కేబినెట్‌లో చేరబోతున్నాయి. ఈసారి మంత్రివర్గంలో 30 నుంచి 32 మంది ఉండవచ్చని తెలుస్తోంది. జేడీ(యూ), బీజేపీల నుంచి సమాన సంఖ్యలో మంత్రులు కానున్నారు. చిరాగ్ పాశ్వాన్ పార్టీకి మూడు మంత్రి పదవులు, జితన్‌రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహ్ పార్టీల నుంచి ఒక్కొక్కరికి చోటుదక్కే అవకాశం ఉంది. మొత్తం 36 మంది మంత్రులు ఉండవచ్చు.


# 2028లో చంద్రయాన్-4 మిషన్

కోల్‌కతా

కీలకమైన ప్రయోగాలకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సిద్ధమవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏడు ప్రయోగాలు చేపట్టనుంది. ఇందుకోసం శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు భారతదేశ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రను 2027లో చేపట్టబోతున్నట్లు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ప్రకటించారు. ఆయన తాజాగా ఓ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో మన దేశం మరింత ముందుకు దూసుకెళ్లడమే లక్ష్యంగా అంతరిక్ష ప్రయోగాలకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఏడు ప్రయోగాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో వాణిజ్య కమ్యూనికేషన్ శాటిలైట్, బహుళ పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ కార్యక్రమాలు ఉన్నాయని స్పష్టంచేశారు. పూర్తిగా దేశీయంగానే మన పరిశ్రమలు తయారు చేసిన తొలి పీఎస్ఎల్వీ రాకెట్‌ను నింగిలోకి పంపింబోతున్నామని, ఇదొక మైలురాయి కాబోతోందని చెప్పారు.

**జపాన్‌తో కలిసి లూపెక్స్ ప్రోగ్రామ్**

ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్%–%4 మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేసిందని వి.నారాయణన్ తెలియజేశారు. మన అంతరిక్ష యాత్రలో ఇదొక కీలక ప్రయోగం అవుతుందన్నారు. 2028లో చంద్రయాన్%–%4 ప్రయోగం నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. అలాగే జపాన్‌కు చెందిన



ఏరోస్పేస్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీతో కలిసి లూపెక్స్(లూనార్ పోలార్ ఎక్స్‌ప్లొరేషన్) ప్రోగ్రామ్ నిర్వహించనున్నామని వివరించారు. భవిష్యత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాకెట్ల తయారీని మూడు రెట్లు పెంచబోతున్నామని తెలిపారు. అందుకోసం కార్యాచరణ మొదలైందని అన్నారు.

**2027లో మానవ సహిత యాత్ర**

సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకొనే దిశగా ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు. 2035 నాటికి అంతరిక్షంలో 'ఇండియన్ స్పేస్ స్టేషన్' సిద్ధమవుతుందని ధీమా వ్యక్తంచేశారు. ఇందులో మొత్తం ఐదు మాడ్యూల్స్ ఉంటాయని, తొలి మాడ్యూల్‌ను 2028 నాటికి కక్ష్యలోకి ప్రవేశపెట్టబోతున్నామని చెప్పారు. మానవ సహిత అంతరిక్ష యాత్రను 2027లో చేపట్టే అవకాశం ఉందన్నారు. భారత వ్యోమగాములను చంద్రుడి ఉపరితలంపైకి పంపించి, క్షేమంగా వెనక్కి తీసుకొచ్చే ప్రయోగాన్ని 2040 నాటికి చేపట్టాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమకు సూచించారని ఇస్రో అధినేత స్పష్టంచేశారు. గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారత్ వాటా ప్రస్తుతం 2 శాతంగా ఉందన్నారు. 2030 నాటికి దీన్ని 8 శాతానికి చేర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. భారత అంతరిక్ష ప్రయోగాల్లో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం నానాటికీ పెరుగుతోందన్నారు. ప్రస్తుతం 450కిపైగా పరిశ్రమలు, 330 స్టార్టప్ కంపెనీలు ఇందులో పాలుపంచుకుంటున్నాయని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ఇది మరింత పెరుగుతుందన్నారు.

**ఏమిటీ చంద్రయాన్-4?**

చందమామపై ప్రయోగాలకు ఉద్దేశించినదే చంద్రయాన్%–%4. చంద్రుడిపైకి అంతరిక్ష నౌకను పంపించి, అక్కడ మట్టి, రాళ్లు లాంటి నమూనాలను సేకరించి, భూమిపైకి తీసుకురావడమే చంద్రయాన్%–%4 లక్ష్యం. ప్రస్తుతం ఇలాంటి సామర్థ్యం కేవలం అమెరికా, రష్యా, చైనాలకు మాత్రమే ఉంది. భారత్ కూడా సఫలమైతే ఈ విషయంలో నాలుగో దేశంగా నిలుస్తుంది. ఇక లూపెక్స్ ప్రయోగ లక్ష్యం ఏమిటంటే చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద మంచు రూపంలో ఉన్న నీటిని అధ్యయనం చేస్తారు. మరోవైపు చంద్రుడిపైకి వ్యోమగాములను పంపించాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకోగా, అమెరికా సైతం ఇదే పనిలో నిమగ్నమైంది. అర్టిమిస్ పేరిట కార్యాచరణ ప్రారంభించింది. చైనా సైతం 2030 నాటికి తమ వ్యోమగాములను చంద్రుడిపైకి పంపిస్తామని చెబుతోంది.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ



ఈ నెల 17వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా, అర్జీదారులు తమ అర్జీలను మీకోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## గన్నవరం విమానాశ్రయానికి పునర్వైభవం

గన్నవరం



కూటమి ప్రభుత్వ చొరవతో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి పునర్వైభవం వచ్చిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం సింగపూర్ విమాన సర్వీసును శనివారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ జండా ఊపి ప్రారంభించారు. సింగపూర్ విమాన సర్వీసు ప్రారంభోత్సవ సందర్భంగా కేకు కోసి, మొదటి ప్రయాణికునికి బోర్డింగ్ పాసును అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ 2014–19 మధ్యకాలం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గన్నవరం విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రభుత్వం శ్రద్ధ చూపటంతో ఇక్కడి నుంచి ప్రతిరోజు 30 విమాన సర్వీసులు నడిచేవని అత్యధిక ప్రయాణికుల సగటుతో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అశ్రద్ధ చేయటంతో విమాన సర్వీసులు తగ్గిపోయి ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గింది అన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో ఆరేళ్లుగా ఆగిపోయిన సింగపూర్ విమాన సర్వీసు తిరిగి ప్రారంభమైందని యార్లగడ్డ చెప్పారు. ప్రస్తుతం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రతిరోజు 45 విమాన సర్వీసులు నడుస్తుండగా 4వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి ఎక్కువమంది విదేశాలకు రాకపోకలు సాగిస్తున్నందున వీరికి గన్నవరం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని ఇక్కడి నుంచి విదేశీ విమానాలకు కనెక్టివిటీని పెంచగలిగితే ఈ ఐదు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాబోయే ఏడు నెలల కాలంలో అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందని యార్లగడ్డ పేర్కొన్నారు. కతార్, అరబ్ ఎమిరేట్స్ కు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతులకు అమరావతిలో భూములు కేటాయింపు, పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా యార్లగడ్డ హామీ ఇచ్చారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయం డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ రైలు ప్రాజెక్టు అనుభవాలతో 'బ్లూ బుక్'

ముంబయి– అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పనిచేస్తున్న ఇంజినీర్లు తమ అనుభవాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల అమలు సమయంలో ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా సూరత్‌లో నిర్మిస్తున్న స్టేషన్‌లో ఇంజినీర్లు, ఇతర సిబ్బందితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పనుల పురోగతిని ఆరా తీశారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పొందిన అనుభవాలను నమోదు చేసి, 'బ్లూ బుక్'లా సంకలనం చేస్తే.. భవిష్యత్తులో పెద్దఎత్తున ఈ తరహా ప్రాజెక్టులను తీసుకొచ్చే విషయంలో దేశం నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్లగలదని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. భారత్ పదేపదే ప్రయోగాలు చేయకుండా.. గత నమూనాల నుంచి నేర్చుకున్న విషయాలను ప్రతిబింబించాలన్నారు. ఈ ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముందుకు సాగుతోందని ప్రధాని మోదీకి సిబ్బంది తెలిపారని ప్రధాన మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. "సూరత్‌లో నిర్మాణంలో ఉన్న బుల్లెట్ రైలు స్టేషన్‌ను సందర్శించాను. ముంబయి– అహ్మదాబాద్ హై స్పీడ్ రైలు కారిడార్ పురోగతిని సమీక్షించాను. దేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై పనిచేస్తున్న బృందంతో సంభాషించే అవకాశం లభించింది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని వెంట రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నారు.

## బెంగాల్ రాజ్‌భవన్‌లో ఆయుధాలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్, సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వం మధ్య విభేదాలు మరింత ముదిరాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆనంద బోస్ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిల్వ చేశారని, బీజేపీ నేరగాళ్లకు ఆశ్రయం కల్పిస్తు న్నారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణం. ఎన్నికల ప్రక్రియను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) చేపట్టడం ఎంతో అవసరమని గవర్నర్ ఆనందబోస్ శనివారం పేర్కొన్నారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం తిరిగి నెలకొంటుందన్నారు. ఆ వెంటనే ఎంపీ బెనర్జీ గవర్నర్‌పై దాడికి దిగారు. బీజేపీ నేరగాళ్లకు రాజ్‌భవన్‌లో ఆశ్రయం కల్పిస్తున్న గవర్నర్, వారికి బాంబులు, తుపాకులు సమకూర్చుతున్నారని ఆరోపణలు చేశారు. ఆయన ఆ పనిని వెంటనే ఆపేయాలని కోరారు. ఎంపీ బెనర్జీ ఆరోపణలపై న్యాయపరంగా ముందుకెళ్లేందుకు గల అవకాశాలను గవర్నర్ ఆనందబోస్ పరిశీలిస్తు న్నారని రాజ్‌భవన్ అధికారి ఒకరు ఆదివారం తెలిపారు. 'రాజ్‌భవన్ ఉదయం 5 గంటల నుంచి తెరిచే ఉంటాయి. బెనర్జీ వచ్చి తన ఆరోపణల మేరకు ఆధారాలుంటే పరిశీలించుకోవచ్చు. పౌరసంఘాల ప్రతినిధులు, జర్నలి స్టులు కూడా రావచ్చు. ఆరోపణలను రుజువు చేయడంలో విఫలమైతే న్యాయపరంగా ఎంపీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు? ఎంపీ ఆరోపణలపై దర్యాప్తు చేపట్టాల్సిందిగా లోక్‌సభ స్పీకర్‌కు కూడా లేఖ రాస్తాం'అని ఆ అధికారి చెప్పారు. భారతీయ న్యాయ సంహితలోని 151, 152, 353 సెక్షన్ల ప్రకారం ఎంపీ చర్యలు శిక్షార్హమైనవని ఆయన చెప్పారు. దీనిపై మళ్లీ ఎంపీ బెనర్జీ స్పందించారు. గవర్నర్ న్యాయపరంగా చర్యలు తీసుకుంటే తానేమీ చూస్తూ కూర్చోనన్నారు.

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన



**కరీంనగర్ :** పత్తి విక్రయాలపై రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. ఈ నెల 17నుంచి జిన్నింగ్ మిల్లులు సమ్మెకు వెళ్తుండగా సీసీఐ కొనుగోళ్లు ప్రశ్నార్థకమే. పత్తి దిగుబడులు ఇప్పుడిప్పుడే ఎక్కువస్థాయిలో వస్తుండగా విక్రయాలపై ఎఫెక్ట్ పడుతోంది. ఎల్1, ఎల్2, ఎల్3 పేరుతో చెల్లింపులు చేయడం తగదని జిన్నింగ్ మిల్లులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా ఎకరాకు ఏడు క్వింటాళ్లే విక్రయించాలన్న నిబంధన రైతన్నకు గుదిబండగా మారింది. పత్తిని విక్రయించే కీలక సమయంలోనే అటు 7క్వింటాళ్ల నిబంధన, ఇటు జిన్నింగ్ మిల్లుల సమ్మె విక్రయాలపై ప్రభావం చూపుతోంది. దీంతో పత్తిని అమ్మేద్దామా.. ఆగుదామా అన్న మీమాంస అన్నదాతది.

**అడుగడుగునా ఆటంకాలే**

పత్తి వేసిన నుంచి రైతులకు కష్టాలే. ఆరంభంలో సకాలంలో వర్షాలు కురిసి సంతోషం నింపగా అంతలోనే అకాల వర్షాలు విరుచుకుపడగా పెట్టుబడి తడిసిమోపైడెంది. స్వల్ప విరామంతోనే భారీవర్షాలు కురియడంతో పైరు ఎదుగకపోగా కోలుకోని దెబ్బతీశాయి. కలుపు నివారణకు మళ్లీ మళ్లీ ఖర్చు చేయాల్సి రాగా కూలీల కొరతతో అధిక కూలీ చెల్లించి ఆర్థికంగా నష్టపోయారు. తొలి పత్తి, రెండో పత్తి తీయగా కూలీలను ఎక్కువగా వినియోగించారు. పైపెచ్చు కూలీ రేటు అధికం. తీరా పంట చేతికొచ్చిన దశలో అమ్ముకుందామంటే దళారుల దోపిడీతో చిక్కిశల్యమవుతున్నారు. మార్కెట్ ఆరంభంలో ధరలను పెంచి మార్కెట్‌కు పత్తి ఎక్కువగా వచ్చే సమయంలో కూటమి కట్టి ధరలను అమాంతం తగ్గిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర పొడవు పింజ రకానికి క్వింటాల్‌కు రూ.8,110 కాగా మధ్య రకం రూ.7,710గా నిర్ణయించగా మార్కెట్లలో, జిన్నింగ్ మిల్లులో వేయి తక్కువగా కొనుగోలు చేస్తూ రైతుల శ్రమను దోచేస్తున్నారు.

**హవ్వా.. ఎకరా ఏడు క్వింటాళ్లా?**

పత్తి కొనుగోళ్లలో ఏడు క్వింటాళ్ల నిబంధనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే సవరించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. ఎర్ర నేలలో సాగునీటి లభ్యతను బట్టి ఎకరాకు 8నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశముండగా నల్లరేగడి నేలలో ఎకరాకు 15%-% 20క్వింటాళ్ల దిగుబడి రావడం సహజం. ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే విక్రయించేందుకు సీసీఐ అనుమతిస్తోంది. మిగతా పత్తిని ఎవరికి విక్రయించాలని ప్రశ్నిస్తున్నారు. ఏడు క్వింటాళ్ల వరకు విక్రయించిన రైతులు మిగతా పత్తిని అమ్మేందుకు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. కేంద్రం నిబంధనను సడలిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర మార్కెట్లో కొనుగోళ్లు జరుగుతుండగా 8జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారు.

**వివరాల వెల్లడిలో డీఎంవో మౌనం**

పత్తి కొనుగోళ్ల వివరాల వెల్లడిలో జిల్లా మార్కెటింగ్‌శాఖ వైఖరి ఆరోపణలకు తావిస్తోంది. ఇప్పటివరకు సీసీఐ, ప్రైవేట్ కొనుగోలు చేసింది ఎంత, జిన్నింగ్ మిల్లులు, మార్కెట్ వారీగా కొనుగోళ్ల వివరాల వెల్లడిలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్ విముఖత చూపారు. కార్యాలయానికి వెళ్లగా అందుబాటులో లేకపోగా వాట్సాప్ మెసేజ్ ద్వారా వివరాలు కావాలని కోరగా అందుబాటులోకి రాలేదు. కార్యాలయ సిబ్బంది డీఎంవోనే అడగాలని చెప్పడం విశేషం.

**రేపటి నుంచి జిన్నింగ్ మిల్లుల సమ్మె**

ఎల్1, ఎల్2 విధానాల పేరుతో పాటు స్లాట్ బుకింగ్ పేరిట భారత పత్తి సంస్థ(సీసీఐ) ఇబ్బందులకు గురి చేస్తోందని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ తీవ్రస్థాయిలో మండిపడుతోంది. ఎల్1, ఎల్2 విధానాలను ఎత్తివేసి అన్నింటిని ఒకే విధానం కిందకు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవద్దని, ఇప్పటికే బుక్ చేసుకున్నవారు కూడ పత్తి అమ్మేందుకు జిన్నింగ్ మిల్లులు, మార్కెట్ యార్డులకు రావద్దని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి హమీద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**జమ్మికుంటలో పత్తి కొనుగోళ్లు బంద్**

జమ్మికుంట పత్తి మార్కెట్‌లో సోమవారం నుంచి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లుల యాజమానులు వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో పత్తిని మార్కెట్ యార్డుకు తేవద్దని మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న శనివారం విజ్ఞప్తి చేశారు. రైతులు గమనించాలని సూచించారు.

# ఇందిరమ్మ జీ ప్లస్ వన్



**కరీంనగర్‌రూరల్:** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్టణ పేదలకు ప్రయోజనకరంగా మారింది. మున్సిపాలిటీల్లో జీ ప్లస్ వన్ పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అనుమతించింది. దిగువ, మొదటి అంతస్తుల్లో కలిపి ఇంటి విస్తీర్ణం 400 చదరపు అడుగులు ఉండాలని సూచించింది. పట్టణ ప్రాంతాల్లో తక్కువ విస్తీర్ణంలో ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలోని కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో 1,313 ఇళ్లు, చొప్పదండిలో 527, హుజూరాబాద్ 324, జమ్మికుంటలో 281, కొత్తపల్లికి 197 ఇళ్లు మంజూరయ్యాయి. ఆయా మున్సిపాలిటీల్లో ప్రభుత్వ ఉత్తర్వులతో తక్కువ విస్తీర్ణం ఉన్న లబ్ధిదారులు జీ ప్లస్ వన్ విధానంలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం ఏర్పడింది.

**బిల్లు చెల్లించే విధానం**

పట్టణ ప్రాంతాల్లో నిర్ణీత స్థలం లేనివారు ఇందిరమ్మ ఇంటిని జీ ప్లస్ వన్ విధానంలో నిర్మించుకోవాలంటే ముందుగా గృహ నిర్మాణశాఖ డిప్యూటీ ఈఈ నుంచి అనుమతి పొందాలి. దిగువ, మొదటి అంతస్తుల్లో కలిపి రెండు గదులతో పాటు వంటగది, మరుగుదొడ్డి, స్నానాల గదిని మొత్తం 600చదరపు అడుగులకు మించకుండా నిర్మించాలి. గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.లక్ష, రూఫ్ లెవల్‌కు రూ.లక్ష, మొదటి అంతస్తుకు రూ.2లక్షలు, మొత్తం ఇంటి నిర్మాణం పూర్తయిన తరువాత చివరి విడత రూ.లక్ష చొప్పున మొత్తం రూ.5లక్షల బిల్లు చెల్లిస్తారు. మున్సిపాలిటీలతోపాటు గ్రామాల్లోను నిర్ణీత విస్తీర్ణం తక్కువ ఉన్న లబ్ధిదారులకు జీ ప్లస్ వన్ విధానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకాశముందని గృహనిర్మాణసంస్థ అధికారులు పేర్కొంటున్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తక్కువ విస్తీర్ణం ఉన్న ఐదుగురు లబ్ధిదారులను గుర్తించాం. మిగితా మున్సిపాలటీల్లోని లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు చేపట్టాం. తక్కువ విస్తీర్ణం ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# వడ్లు కొనే దిక్కులేక.. క్షేత్రస్థాయిలో ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు

**కల్లాలు లేక వడ్లు ఆరబెట్టేందుకు అన్నదాతల అవస్థలు**

**తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తూ నష్టపోతున్న రైతులు**

**అధికారుల పట్టింపులేని తనంతో దళారుల ఇష్టారాజ్యం**



**మంచిర్యాల :** ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంటను కొనే దిక్కులేక అన్నదాతలు ఆగమైపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామంటూ సర్కారు ప్రకటనలు చేస్తున్నా, ఎక్కడా కనిపించకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారు. వడ్లు ఆరబెట్టేందుకు కల్లాలు లేక తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తూ అగ్గువకు అమ్ముకొని నష్టపోతున్నారు.

**కల్లాలు.. కొనుగోలు కేంద్రాలు లేక..**

మంచిర్యాల జిల్లాలో 301, నిర్మల్ జిల్లాలో 317, ఆసిఫాబాద్ జిల్లాలో 18 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెబుతున్నా.. పేపర్లపై తప్ప క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల కనిపించడం లేదు. ఉదాహరణకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. కనీసం కొనుగోలు కేంద్రాల కోసం స్థలసేకరణ కూడా చేయలేదు. ఈ మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 7900 ఎకరాల్లో వరి సాగు చేశారు. 1,97,500 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా ఉంది. ఇక్కడి సహకార సంఘం ఆధ్వర్యంలో 60 వేల క్వింటాళ్లు కొనడం లక్ష్యంగా ఉంది. ఇందుకోసం దహెగాం, లగ్గాం, ఒడ్డుగూడ, గెర్రె, గిరవెల్లి, ఖర్జీ, చంద్రపల్లి, కొంచవెల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం దహెగాం, లగ్గాం, గెర్రె, కొంచవెల్లి గ్రామాల్లో కల్లాల కోసం స్థల సేకరణ చేయలేదు. కల్వాడ గ్రామంలో ఐకేపీ ద్వారా కొనుగోళ్లు చేపడుతున్నారు. పక్షం రోజులుగా కోతలు నడుస్తున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో పొలాలు లేదా.. ఖాళీ స్థలాల్లో ఆరబెడుతున్నారు. కల్లాలు లేక అవస్థలు పడుతున్నారు.

**అగ్గువకు అమ్ముకొని..**

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు ఏ-గ్రేడ్‌కు రూ. 2389, బీ-గ్రేడ్‌కు రూ. 2360 ఉంది. ధాన్యాన్ని ఆరబెట్టడానికి కల్లాలు లేక తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులకు తగ్గువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇదే అదనుగా భావించిన ప్రైవేట్ వ్యాపారులు(దళారులు) క్వింటాలుకు రూ.1900 నుంచి రూ.2000 ధరకు కొనుగోలు చేస్తూ దోపిడీ చేస్తున్నారు.

**రూ. 26,895 నష్టపోయిన**

పొలం కోసి మస్తు రోజులైంది. సర్కారోళ్లు వడ్లు కొనడం లేదు. కల్లానికి జాగ లేక ప్రైవేట్ వ్యాపారులకు 55 క్వింటాళ్ల సన్నరకం వడ్లు అమ్ముకున్న. తప్పనిసరి పరిస్థితుల్లో క్వింటాలుకు రూ.1900 చొప్పున ఇవ్వాల్సి వచ్చింది. క్వింటాలుకు రూ. 489 తక్కువకు అమ్మిన. సర్కారోళ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రూ. 26,895 నష్టపోయిన.

## ఐదు నెలలుగా జీతాలు నిల్..
## పూట గడిచేది ఎట్లా?.. సీఆర్టీల ఆవేదన



**నార్నూర్ :** సమగ్ర గిరిజన సంక్షేమ శాఖ (ఐటీడీఏ) పరిధిలోని ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీల (కాంట్రాక్ట్ రెగ్యులర్ టీచర్స్) కు సకాలంలో వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా వేతనాలు అందక పస్తులుంటున్నామని ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ పోషణ బారమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ అధికారులు స్పందించి వేతనాలు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. ఐటీడీఏ పరిధిలోని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 130 గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉన్నాయి. అందులో 1,228 మంది సీఆర్టీలుగా పనిచేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 489, కుమ్రం భీం (అసిఫాబాద్) జిల్లాలో436, నిర్మల్ జిల్లాలో 165, మంచిర్యాల జిల్లాలో 138 మంది సీఆర్టీలు ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై ఏడు నెలలు కాగా రెండు నెలల వేతనం మాత్రమే మంజూరు చేశారని సీఆర్టీలు ఆరోపించారు. మరో ఐదు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. దీంతో సీఆర్టీలకు ఆర్థికంగా ఇబ్బంది తప్పడం లేదని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న తమకు కనీసం వేతనాలు విడుదల చేయడంలో జాప్యం చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇచ్చే అరకొర వేతనమే సకాలంలో అందించడం లేదని ఆరోపించారు. నిత్యం ద్విచక్ర వాహనాలపై కొందరు, బస్సులు, ఆటోల్లో మరికొందరు, స్థానికంగా కొందరు ఉంటూ రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పని చేస్తున్నారు. నెల నెల వేతనాలు రాక కనీసం ఇంటి అద్దె, కిరాణా సామాగ్రి, నిత్యవసర సరుకులు కొనుగోలు కోసం అప్పులు చేయాల్సి వస్తుందని సీఆర్టీలు వాపోయారు. తమకు అప్పులు కూడా ఇవ్వని దుస్థితి నెలకొందని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జూబ్లీహిల్స్ ఫలితంతో కాంగ్రెస్‌లో నయా జోష్

**జూబ్లీహిల్స్ ఫలితంతో మంత్రి పొన్నం కు ప్రమోషన్ !**

**పార్టీ బాధ్యతలు అప్పగిస్తారని గుసగుసలు**

**కాంగ్రెస్ నేతల తలరాతలు మార్చనున్న జూబ్లీహిల్స్ ఫలితం**

జూబ్లీహిల్స్ ఫలితం కాంగ్రెస్ నేతల తలరాతలు మార్చనుందా... కాంగ్రెస్ గెలుపు పలు సమస్యలకు పరిష్కారం చూపనుందా.... ఉప ఎన్నికలో కర్త కర్మ క్రియగా వ్యవహరించిన వారికి ప్రమోషన్లు లభించనున్నాయా... అంటే ఔననే సమాధానం వస్తుంది. హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ రథసారథి మహేష్ గౌడ్ కు ప్రమోషన్ లభిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీలో, ప్రభుత్వంలో సమూల మార్పులకు నాంది కాబోతుందనే ప్రచారం జరుగుతుంది. ఒక్క ఫలితంతో సమస్యలన్నింటికి పరిష్కారం దొరకనుందా... నాడు వైఎస్సార్ ఎమ్మెస్సార్ జోడి మాదిరిగా నేడు రేవంత్ పొన్నం జోడి కుదిరేనా? రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్ లో నయా జోష్ నింపింది. పార్టీ శ్రేణులను సంబరాల్లో ముంచెత్తింది. జూబ్లీహిల్స్ ఓటర్లు చెయ్యెత్తి జై కొట్టడం బాగానే ఉన్నా కాంగ్రెస్ లో ఉప ఎన్నిక ఫలితం పార్టీలో సమూల మార్పులకు నాంది పలకబోతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ లో సెంటర్ అట్రాక్షన్ గా నిలిచిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రమోషన్ లభిస్తుందనే ప్రచారం జరుగుతుంది. మంత్రి పదవి నుంచి తప్పించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారథిగా నియమించనున్నారనే టాక్ మొదలైంది. ఉప ఎన్నికలో అన్నితామై వ్యవహరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రమోషన్ లభిస్తుందనే ప్రచారం సాగుతుంది. పార్టీలో ప్రభుత్వంలో మార్పులు చేర్పులు స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఉంటాయా, వాటికంటే ముందుగానే ఉంటాయా అనే విషయంపై స్పష్టత లేనప్పటికీ సమూల మార్పులకు పార్టీ పెద్దలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఉప ఎన్నిక ఫలితంతో ఫుల్ జోష్ లో ఉన్న కాంగ్రెస్, స్థానిక సంస్థల ఎన్నికలను డిసెంబర్ లోగా నిర్వహించి సత్తా చాటే పనిలో నిమగ్నమయింది. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో పార్టీ పెద్దలు నిమగ్నమయ్యారట. 17న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుని 2026 లో పార్టీలో ప్రభుత్వంలో సమూల మార్పులు చేస్తారనే చర్చ పార్టీ శ్రేణుల్లో మొదలయింది. ఊహాగానాలు పార్టీ శ్రేణుల గుసగుసలు ఎటువైపు దారి తీస్తాయోనని ఆసక్తికరమైన చర్చ సాగుతుంది.

## సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలి



**నార్నూర్ :** సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని పంచాయతీ ప్రాంగణంలో అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 25, 26వ తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు అంగన్‌వాడీ యూనియన్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఈ ఆర్ సింధు, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం. సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎస్ వరలక్ష్మి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ హాజరుకానున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు,వివిధ రంగాల్లో పనిచేస్తున్న సీఐటీయూ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభల్లో భవిష్యత్ కార్యచరణ ప్రణాళికపై, ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై చర్చ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు కే సునీత, సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి బొజ్జ ఆశన్న, మొల్ల కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, వెంకటమ్మ, పంచశీల, పంచ పూల, మల్లు, కవిత, చంచల, సంగీత తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

# కొండదిగుతున్న బంగారం..
# ఒకేరోజు తగ్గిన రూ 5 వేలు ధర

**రూ.1.21 లక్షలకు పడిపోయిన తులం విలువ**

**న్యూఢిల్లీ :** బంగారం కొండదిగుతున్నది. రికార్డుల మీద రికార్డుల బద్దలు కొట్టిన పుత్తడి గడిచిన పక్షం రోజుల్లో భారీగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా షట్‌డౌన్ ముగియడం, ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు సంకేతాలివ్వడంతో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం శనివారం ఒకేరోజు రూ.5000 తగ్గి రూ.1,21,895కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర శుక్రవారం ఒకేరోజు 127 డాలర్లు పడిపోవడం కూడా గోల్డ్ ధర తగ్గడానికి ప్రధాన కారణమని బులియన్ వర్తకులు పేర్కొన్నారు.

**రూ.8 వేలు దిగొచ్చిన కిలో వెండి**

బంగారంతోపాటు వెండి ధరలు దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.8,700 తగ్గి రూ.1,53,720కి తగ్గింది. కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ వెండి 5.56 శాతం తగ్గి 50.21 డాలర్లకు పడిపోవడం కూడా మరో కారణం.

**భవిష్యత్తులో డిమాండ్ అంతంతే**

ప్రస్తుతం తగ్గుముఖం పట్టిన బంగారం భవిష్యత్తులో డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండనున్నదని విశ్లేషకులు అంటున్నారు. స్వల్పకాలంపాటు బంగారం ధరలు దిద్దుబాటుకు గురికావచ్చుని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. దేశీయంగా పండుగ సీజన్ కూడా ముగియడం, ఇప్పట్లో పెళ్లిళ్లు కూడా లేకపోవడంతో డిమాండ్ గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు.

పసిడి ధరలు తగ్గడానికి కారణాలు..

ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు ప్రకటించడం




అమెరికా షట్‌డౌన్ ముగియడం..

ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలపడటం

## రూ.76,248 కోట్లకు టీఎమ్‌పీవీఎల్ లాభం




టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఏకీకృత ఖాతాల ప్రకారం సెప్టెంబరు త్రైమాసికంలో రూ.76,248 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. బ్రిటిష్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై సైబర్ దాడి కారణంగా కార్యకలాపాలు ఆగడం ప్రధాన కారణం. 2024-25 ఇదే మూడు నెలల్లో లాభం రూ.3,521 కోట్లుగా ఉంది. ఈసారి జేఎల్‌ఆర్ కార్యకలాపాల నిలిపివేత వల్ల రూ.82,600 కోట్ల లాభం వచ్చిందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో కంపెనీ తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపార విభజన, బదిలీ వల్ల వచ్చిన లాభం కూడా ఇందులో ఉంది. కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.83,656 కోట్ల నుంచి రూ.72,349 కోట్లకు తగ్గింది. తగ్గిన జేఎల్‌ఆర్ ఆదాయం : జేఎల్‌ఆర్ ఆదాయం 24.3% తగ్గి 4.9 బిలియన్ పౌండ్ల (దాదాపు రూ.57,200 కోట్ల)కు చేరుకుంది. సైబర్ దాడితో జేఎల్‌ఆర్ ఆర్థిక అంశాలపై ప్రభావం పడింది. ఎబిట్ మార్జిన్ -8.6 శాతంగా నమోదైంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో టాటా ప్యాసింజరు వాహన వ్యాపార ఆదాయం 15.6% వృద్ధితో రూ.13,500 కోట్లకు చేరుకుంది. ప్యాసింజరు వాహనాలు(పీవీ), విద్యుత్ వాహనాల(ఈవీ) అమ్మకాలు 10.8% పెరిగి 1,44,500 యూనిట్లకు చేరాయి. సైబర్ దాడుల వల్ల జేఎల్‌ఆర్ వినియోగదార్ల సమాచారం లీక్ అయ్యే అవకాశంపై ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చినట్లు టాటా మోటార్స్ గ్రూప్ సీఎఫ్‌ఓ పీబీ బాలాజీ తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో సైబర్ దాడులు జరగడంతో జేఎల్‌ఆర్ ప్లాంట్లలో తయారీ నిలిపేసిన సంగతి తెలిసిందే.

## జీఎస్టీ ఎఫెక్ట్.. నిరాశపరిచిన ఎక్సైడ్ ఇండస్ట్రీస్




బ్యాటరీ తయారీ సంస్థ ఎక్సైడ్ ఇండస్ట్రీస్ సెప్టెంబర్ త్రైమాసికంలో పనితీరు పరంగా ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయింది. లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 26 శాతం తగ్గి రూ.174 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.233 కోట్లుగా ఉంది. ఆదాయం సైతం ఈ కాలంలో 2 శాతం తగ్గి రూ.4,364 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ కాలంలో లాభం రూ.448 కోట్లుగా ఉంది. క్రితం ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో లాభం రూ.454 కోట్లతో పోల్చి చూస్తే ఒక శాతం తగ్గింది. జీఎస్‌టీ రేట్ల మార్పు ప్రభావం సెప్టెంబర్ త్రైమాసికం పనితీరుపై ప్రభావం చూపించినట్టు కంపెనీ తెలిపింది. బ్యాటరీలపై జీఎస్‌టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని గుర్తు చేసింది. రేట్లు తగ్గిన తర్వాత కొత్త స్టాక్‌ను తెప్పించుకుందామని భాగస్వాములు భావించడంతో డిమాండ్ స్తబ్దుగా ఉన్నట్టు వివరించింది. లిథియం అయాన్ బ్యాటరీ ప్లాంట్ నిర్మాణం ఆశించిన విధంగా పురోగతిలో ఉన్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో అవిక్‌రాయ్ తెలిపారు.

# జియో కొత్త రీచార్జ్.. 200 రోజుల చౌక ప్లాన్

టెలికాం రంగంలో అతిపెద్ద యూజర్ బేస్, రీఛార్జ్ ప్లాన్ల విస్తృత పోర్ట్‌ఫోలియోను కలిగి ఉన్న రిలయన్స్ జియో.. తన కస్టమర్ల కోసం తక్కువ-ధర, హై-ఎండ్ విభాగాలలో విస్తృత శ్రేణి ప్లాన్‌లను అందిస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ రోజులు సిమ్ కార్డును యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకునే కస్టమర్ల కోసం దీర్ఘకాల వ్యాలిడిటీతో చౌక రీచార్జ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. మిలియన్ల మంది మొబైల్ వినియోగదారుల అవసరాలను గుర్తించి, జియో ఇప్పుడు దీర్ఘకాలిక వ్యాలిడిటీ రీఛార్జ్ ప్లాన్ల జాబితాలో చేర్చిన ప్లాన్ ధర రూ.2025. ఖరీదైన 365 రోజుల రీఛార్జ్ ప్లాన్ కొనడానికి ఇష్టపడని కస్టమర్లకు ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక. జియో ఈ ప్లాన్‌ను ఉత్తమ 5జీ ప్లాన్లలో ఒకటిగా లిస్ట్ చేసింది.

**ప్లాన్ ప్రయోజనాలు**

జియో తన రూ.2025 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ తో వినియోగదారులకు 200 రోజుల సుదీర్ఘ వాలిడిటీని అందిస్తుంది. అన్ని మొబైల్ నెట్ వర్క్ లకు 200 రోజుల పాటు అపరిమిత కాలింగ్ ను ఆనందించవచ్చు. ఇక డేటా ప్రయోజనాల విషయానికి వస్తే.. 200 రోజుల పాటు మొత్తం 500 జిబి డేటాను అందిస్తుంది. రోజుకు 2.5 జీబీ వరకు హై స్పీడ్ డేటాను వినియోగించుకోవచ్చు. ఇంకా ఈ ప్లాన్ లో రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు ఉన్నాయి. ఈ ప్లాన్ తో అపరిమిత 5జీ డేటాను ఆనందివచ్చు. జియో యూజర్లు ఈ ప్లాన్ తో కొన్ని అదనపు ప్రయోజనాలను కూడా పొందుతారు. ఈ ప్లాన్ లో మూడు నెలల పాటు జియో హాట్ స్టార్ కు ఉచిత సబ్ స్క్రిప్షన్ కూడా ఉంది. మీరు టీవీ ఛానెల్స్ చూడాలనుకుంటే జియో టీవీకి కూడా ఉచిత యాక్సెస్ పొందుతారు. డేటా స్టోరేజ్ కోసం 50 జీబీ జియో ఏఐ క్లౌడ్ స్టోరేజ్ కూడా ఈ ప్లాన్ లో ఉంది.




# చెలరేగిన భారత బౌలర్లు..
# 132 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌట్

రాజ్‌కోట్ వేదికగా సౌతాఫ్రికా-ఎతో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్-ఎ బౌలర్లు నిప్పులు చెరిగారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా-ఎ జట్టు.. భారత బౌలర్ల ధాటికి 30.3 ఓవర్లలో కేవలం 132 పరుగులకే కుప్పకూలింది. యువ ఆల్‌రౌండర్ నిశాంత్ సింధు అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచాడు. సింధు తన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. ఈ హర్యానా ఆటగాడు 7 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు హర్షిత్ రాణా మూడు, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు సాధించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో మూన్‌స్వామి(33) టాప్ స్కోరర్‌గా నిలవగా.. పొటిగిటర్(23), ప్రిటోరియస్(21) రాణించారు. మొత్తం ఐదుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. కాగా తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా-ఎ జట్టును 4 వికెట్ల తేడాతో భారత్ చిత్తు చేసింది. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల సిరీస్ మెన్ ఇన్ బ్లూ 1-0 ఆధిక్యంలో ఉంది.

**తుది జట్లు భారత్**

రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, ఆయుష్ బదోని, తిలక్ వర్మ(కెప్టెన్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి,నిశాంత్ సింధు,హర్షిత్ రాణా, విప్రజ్ నిగమ్,అర్ష్‌దీప్ సింగ్,ప్రసిద్ కృష్ణ

**సౌతాఫ్రికాజి**




రివాల్డో మూన్సామి(వికెట్ కీపర్), లువాన్-డ్రే ప్రిటోరియస్, జోర్డాన్ హెర్మాన్, మార్క్వెస్ అకెర్మాన్(కెప్టెన్), సినెథెంబ క్వెషిలే, డయాన్ ఫారెస్టర్, ప్రెనెలన్ సుబ్రాయెన్, లూథో సిపమ్లా, డెలానో పోట్గీటర్, న్కాబయోమ్జి పీటర్, ఒట్నీల్ బార్ట్‌మన్

## శాంసన్ నిజాయతీపరుడు..
## రాజస్థాన్‌ను ఎందుకు వీడాడంటే..?



ఐపీఎల్‌లో బిగ్గెస్ట్ ట్రేడ్‌డీల్‌లో సంజూ శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. ఏడేళ్లుగా రాజస్థాన్ రాయల్స్ తో కొనసాగిన సంజూ ఇప్పుడు చెన్నై జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు. సంజూ రాజస్థాన్‌కు గుడ్ బై చెప్పడానికి కారణాలు లేకపోలేదు. కొన్ని సీజన్లుగా జట్టు ప్రదర్శన ఆశించినతంగా లేకపోవడంతో నిరాశచెందిన శాంసన్.. కొత్త ఫ్రాంచైజీకి ఆడేందుకు నిర్ణయించుకున్నాడు. తమ జట్టుకు పద్నాలుగేళ్లు ఆడిన శాంసన్‌ను వదిలేయడంపై రాజస్థాన్ యజమాని మనోజ్ బడలే ఏం చెప్పాడంటే..? 'ఈ ఏడాది.. అంతకంటే ముందు నుంచి కూడా శాంసన్ తాను జట్టు మారాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. అతడలా మాతో చెప్పగానే అందరం షాకయ్యాం. టీమ్ మేనేజ్‌మెంట్ సమావేశమై చర్చించాం. సంజూ చాలా నిజాయతీపరుడు. కానీ, అతడు వ్యక్తిగతంగా డల్‌గా కనిపించాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీ అంటే అతడికి చాలా ఇష్టం, గౌరవం. గత పద్దెనిమిది సీజనల్లో ఒకస్కారి కూడా విజేతగా నిలవకపోవడం కూడా సంజూలో మార్పు తెచ్చింది. పద్నాలుగేళ్లు అతడు రాజస్థాన్‌కు విశేష సేవలందించాడు. ఐపీఎల్‌లో అతడు కొత్త జర్నీ చేయాలనుకుంటున్నాడు. ఇన్నాళ్లు రాజస్థాన్ అభిమానులు అతడి ఆటలను, సిక్సర్లను ఎంతో ఎంజాయ్ చేశారు' అని తెలిపాడు.

**2021లో కెప్టెన్సీ**


తొలిసారి 2013లో రాజస్థాన్‌కు ఆడిన శాంసన్ 2015 తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్లాడు. అక్కడ మూడు సీజన్లు ఆడిన అతడు మళ్లీ 2018లో రాజస్థాన్ గూటికి చేరాడు. 2021లో కెప్టెన్సీ చేపట్టిన సంజూ మరసటి ఏడాదే జట్టును ఫైనల్ చేర్చాడు. కానీ, టైటిల్ పోరులో గుజరాత్ టైటాన్స్ విజేతగా నిలిచింది. పద్దెనిమిదో సీజన్‌లో గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన అతడు.. తిరిగి వచ్చేసరికి ప్లే ఆఫ్స్ రేసులో రాజస్థాన్ లేదు. పైగా రియాన్ పరాగ్ సారథిగా రాణించడం, యశస్వీకి జతగా వైభవ్ సూర్యవంశీ రూపంలో డేంజరస్ ఓపెనర్ దొరకడంతో సంజూ జట్టు మారడమే శరణ్యం అనుకున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్ ముగియగానే అతడు సీఎస్కేకు అనుకూలంగా పోస్ట్‌లు పెట్టాడు. దాంతో.. వచ్చే ఏడాది సంజూ చెన్నైకి ఆడడం ఖాయమనుకున్నారంతా. అనుకున్నట్టే ట్రేడ్ డీల్ ద్వారా చెన్నై అతడిని కొనేసింది.

స్పోర్ట్స్

## ఈడెన్స్‌లో అనూహ్య ఓటమి..
## డబ్ల్యూటీసీలో టీమిండియాకు షాక్..!




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ప్రతి విజయం ఫైనల్ అవకాశాల్ని మెరుగుపరుస్తుంది. అలానే ప్రతి ఓటమి ర్యాంక్‌ను తగ్గిస్తూ పోతోంది. ఇప్పుడు భారత జట్టు రెండో పరిస్థితిని ఎదుర్కొంటోంది. డబ్ల్యూటీసీ 2025-27 సీజన్‌లో ఇంగ్లండ్ గడ్డసూ సిరీస్ సమం చేసి.. వెస్టిండీస్‌ను వైట్‌వాష్ చేయడంతో మూడో ర్యాంక్‌లో నిలిచిన టీమిండియాకు పెద్ద షాక్. ఈడెన్ గార్డెన్స్‌లో అనూహ్య ఓటమితో భారత ర్యాంక్ పడిపోయింది. ఈడెన్ గార్డెన్స్‌లో టీమిండియాదే గెలుపు అనుకున్న ప్రతిఒక్కరూ కంగుతిన్నారు. స్వల్ప ఛేదనలో తడబడిన భారత ఆటగాళ్లు సమిష్టి వైఫల్యంతో జట్టును ముంచారు. స్పిన్ ట్రాక్‌ను కోరిమరి తయారుచేయించుకున్నప్పటికీ అదే పిచ్ మీద మనోళ్లు చేతులెత్తేశారు. 124 పరుగుల ఛేదనలో అక్షర్ పటేల్(26) మినహా ఏ ఒక్కరూ కూడా క్రీజులో నిలబడకపోవడంతో ఆలౌటై ఘోర పరాభవం చవిచూసింది. పదమూడేళ్ల తర్వాత ఈడెన్స్‌లో విక్టరీ కొట్టిన దక్షిణాఫ్రికా డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లగా.. టీమిండియా నాలుగో స్థానంలో నిలిచింది. మూడు మ్యాచుల్లో మూడు నెగ్గిన ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. గత మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో సఫారీ టీమ్ రెండో ర్యాంక్ కైవసం చేసుకుంది. ఒక విజయం, రెండు డ్రాలతో శ్రీలంక మూడో స్థానంలో కొనసాగుతోంది.




# శివ రీ రిలీజ్.. రెండు రోజుల్లోనే ఆల్‌టైమ్ వసూళ్లు!

నాగార్జున– ఆర్జీవీ కాంబోలో వచ్చిన కల్ట్ మూవీ శివ. తెలుగు సినీ ఇండస్ట్రీ గతిని మార్చేసిన ఈ చిత్రమిది. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీతోనే రాం గోపాల్ వర్మ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ కల్ట్ మూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సినిమాను రీ రిలీజ్ చేశారు. ఈ మూవీని తాజాగా 4కె వర్షన్‌లో రీ రిలీజ్ చేశారు మేకర్స్. ఈనెల 14న వచ్చిన ఈ చిత్రం కోసం నాగ్ ఫ్యాన్స్ ఒక్కసారిగా థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో తొలిరోజే ఈ చిత్రం ఏకంగా రూ.2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. సరికొత్త 4కె వర్షన్‌లో రిలీజైన ఈ మూవీ రెండు రోజుల్లోనే రూ.3.95 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. అప్పట్లోనే రూ.4 కోట్లు రాబట్టిన శివ.. రీ రిలీజ్‌లోనూ సత్తా చాటడం చూస్తుంటే ఈ సినిమా క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో వేచి చూడాల్సిందే.



# నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్.. 3డీ ఫార్మాట్‌లో 'అఖండ 2'

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2' ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మరోసారి థియేటర్స్‌లో 'ఆవారా'


ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల సినిమాలతోపాటు చిన్న హీరోల మూవీస్ కూడా థియేటర్లలో రీరిలీజ్ అవుతూ ఎంతో పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని చిత్రాలు రిలీజ్ సమయంలో కంటే రీరిలీజ్‌లో మరింత ఎక్కువ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇలా రీరిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సిని లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా జంటగా నటించిన ఈ చిత్రానికి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. 2010లో విడుదలైన 'ఆవారా' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచి, యూత్‌ను కట్టిపడేసిన సాంగ్స్‌తో ఇప్పటికీ గుర్తుండిపోతోంది. ఈ పాటలు ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా రికార్డులు సృష్టించిన 'ఆవారా' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా... నవంబర్ 22న తిరిగి థియేటర్లలో! మ్యూజికల్ హిట్‌ను మరోసారి ఎంజాయ్ చేయండి' అంటూ విడుదల చేసిన పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# నాకు పర్సనల్ ఫోన్ నంబర్ లేదు

తెలంగాణలోని వనపర్తి సంస్థానికి చెందిన అదితీ రావు హైదరీ ప్రస్తుతం హీరోయిన్‌గా తెలుగు, తమిళ, హిందీ సినిమాలు చేస్తోంది. హీరో సిద్దార్థ్‌ని పెళ్లి చేసుకుని ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. అయితే ఈమె పేరు చెప్పి ఓ వ్యక్తి.. పలువురు ఫొటోగ్రాఫర్స్‌ని మోసం చేస్తున్నాడు. ఇది అదితీ దృష్టికి వచ్చేసరికి స్వయంగా దీని గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి హెచ్చరించింది. 'వాట్సాప్‌లో నా పేరుతో ఎవరో ఓ వ్యక్తి.. ఫొటోషూట్స్ కోసం పలువురు ఫొటోగ్రాఫర్స్‌కి మెసేజులు చేస్తున్నాడు. కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. అయితే అది నేను కాదు. ఇలా నేను మెసేజ్ చేయను. చెప్పాలంటే నాకు వ్యక్తిగత ఫోన్ నంబర్ ఏం లేదు. నా టీమ్ ద్వారా నేను సంప్రదిస్తాను. కాబట్టి ఆ నంబర్ నుంచి మెసేజులు ఏమైనా వస్తే స్పందించొద్దు' అని అదితీ రావ్ హైదరీ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. సదరు మోసగాడి నంబర్ కూడా వెల్లడించింది. 2006 నుంచి అదితీ సినిమాలు చేస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, మరాఠీ, హిందీ భాషల్లో నటించింది. టాలీవుడ్‌లో 'సమ్మోహనం' ఈమెకు తొలి మూవీ. తర్వాత అంతరిక్షం, వీ, మహాసముద్రం చిత్రాల్లో నటించింది. 'సమ్మోహనం'తో హిట్ కొట్టినప్పటికీ మిగిలనవన్నీ ఫెయిల్ అయ్యాయి. 'మహాసముద్రం'లో నటిస్తున్న టైంలో హీరో సిద్ధార్థ్‌తో అదితీ ప్రేమలో పడింది. తర్వాత మూడేళ్ల పాటు ప్రేమించుకుని 2024లో వీళ్లిద్దరూ ఒక్కటయ్యారు.




# కొరగజ్జ మరో కాంతార కానుందా..? ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్

గ్రామీణ సంస్కృతి, ఆచారాల నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన కాంతార బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో హిట్‌గా నిలిచిందో తెలిసిందే. కన్నడ నాట నుంచి పలు భాషల్లో విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మళ్లీ అలాంటి టచ్ ఇస్తూ శాండల్‌వుడ్ నుంచి మరో సినిమా రాబోతుంది. అదే 'కొరగజ్జ' కన్నడ, మలయాళం, హిందీ, తెలుగు, తమిళ్, తులు భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కబీర్ బేడీ కింగ్ ఆఫ్ ఉడయవరగా కనిపించబోతుండగా.. భవ్య, శృతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాంతార సినిమాను గుర్తు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లీడ్ క్యారెక్టర్ కొరగజ్జ థీమ్‌ను ప్రతిబింబించేలా సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ.. కొరగజ్జ మరో కాంతార కాబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలోని అన్ని పాటలను డైరెక్టర్ కమ్ రైటర్ సుధీర్ అత్తావర్ రాయడం విశేషం. కర్ణాటక తులునాడులో పూజింపబడే దైవం 'కొరగజ్జ' కథతో ఈ సినిమా రాబోతుంది. సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ సాఫల్య నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా కర్ణాటకలోని మంగళూరులో ఆడియో లాంచ్ చేశారని తెలిసిందే. 'కాంతార' తరహాలో గ్రామీణ సంస్కృతి, ఆచారాలు కలబోసిన దైవగాథ ఇదని, ప్రేక్షకుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేలా ఉంటుందని డైరెక్టర్ సుధీర్ అత్తావర్ క్లారిటీ కూడా ఇచ్చాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.